అమృతాంజన్‌వారి
తామరమంధు
Amrutanjan
RINGWORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని వ్యాధులకు వ్యాధులకు

300947

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 331 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 7-3-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

నల్గొండజిల్లా నీటివనర్ల నిర్మాణ కార్యక్రమాన్ని కట్టుదిట్టం చేయాలని సంకల్పం

ఘనాపై బ్రిటిష్ సామ్రాజ్య పతాకాస్తమయం

ఏ కూటాలతోనూ చేరడం జరగదని ప్రధాని ప్రకటన

తరతరాలుగా తెల్లవారి బానిసలుగా మసిఉన్న నీగ్రోలకు మహాపర్వదినం

అక్రా, మార్చి 6: రెండువందల ఏళ్ళ నుంచీ ఘనా రాజ్యంపై విదేశపరిపాలనకు చిహ్నంగా ఎగురుతున్న బ్రిటిష్ పతాకాన్ని (యూనియన్ జాక్‌ను) మార్చి 5 రాత్రి 12 గంటలు దాటగానే దింపివేసి, స్వతంత్ర ఘనారాజ్య పతాకాన్ని ఎగురవేశారు. నూత్నపతాకం ఎరుపు ఆకుపచ్చ బంగారు రంగులుగల త్రివర్ణపతాకం. ఘనా అంతటా ప్రజలు నేడు ఘనంగా ఈ పండగను జరుపుకుంటున్నారు. తరతరాలుగా తెల్లవారి బానిసలుగా బ్రతుకుతున్న నీగ్రో జాతికే ఇది మహా పర్వదినం.

ఘనా ప్రధానమంత్రి డా॥ క్వామే న్క్రుమానును భుజాలపై ఎక్కించుకొని శాసనసభ్యులు బహిరంగసభకు తీసుకొనివెళ్లారు. అక్కడ చేరిన లక్షలాది ప్రజలను ఉద్దేశించి డా॥ న్క్రుమాను "ఘనా ఏ కూటాలతోనూ చేరదు. ప్రజాస్వామ్య విధానాలనే అనుసరిస్తుంది. విదేశీ పెట్టుబడికి ప్రోత్సాహం ఇస్తాముగానీ, ఎవ్వరి షరతులకూ అంగీకరించము" అని ప్రకటించారు.

[illegible] రాజ్యం, ప్రజాస్వామ్య [illegible] శాంతివిధానాలకు భంగం [illegible] కామన్వెల్త్‌లో నే [illegible] డా॥ న్క్రుమా ప్రకటిం[illegible] విదేశాంగశాఖ రక్షణశాఖ [illegible] అధ్యక్షత్వం వహిస్తామని చెప్తూ, [illegible] స్వీకరించడానికి [illegible] కామనీ, కామన్వెల్త్ [illegible] తమ విదేశాంగ విధానం ఆధారపడి ఉండదని స్పష్టం చేశారు. కామన్వెల్త్ దేశాలతో వ్యాపార సంబంధాలు అభివృద్ధి చేసుకొనడానికి ఒకవ్యవస్థ ఉండటం మంచిదని అభిప్రాయపడ్డారు.

బ్రిటిష్ దమననీతిచిహ్నాలు

శాసనసభకు, మంత్రులందరూ, తమను బ్రిటిష్ ప్రభుత్వం జైళ్ళలో పెట్టి ధరింపజేసిన టోపీలను ధరించి వచ్చారు. ఈ ఉత్సవం చూడడానికి బ్రిటిష్ రాణితరఫున డచెస్ ఆఫ్ కెంట్ వచ్చింది.

డా॥ న్క్రుమా, తమదేశం అన్ని దేశాలతోనూ స్నేహం నెరపుతుందని, సమితిద్వారా సక్రమమైన కృషిజరుపుతుందనీ ప్రకటించారు.

భారత శుభకాంక్షలు

భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఘనాకు ఈక్రింది సందేశం పంపించారు. మీకు స్వాతంత్ర్యం లభించినందుకు భారతీయు లందరూ సంతోషిస్తూ, ఘనా ప్రజలందరూ క్షేమంగా అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నారు. ఘనా భారతదేశాల మధ్యగల స్నేహ సంబంధాలు దృఢతరం కావలసనీ, ప్రపంచ శాంతికి ఘనా కృషి చేయగలదనీ, ఆశిస్తున్నాను.

భారత దేశంలోని ఆఫ్రికా విద్యార్థి సంఘానికి శ్రీ నెహ్రూ ఈక్రింది సందేశాన్ని పంపారు: ఆఫ్రికా ప్రజల స్వాతంత్ర్యేచ్ఛకు ఘనా ఉత్తమ చిహ్నంగా నేడు ప్రపంచ స్వతంత్ర రాజ్య సమూహంలోకి అవతరించింది. ఈ సంఘటన ఆఫ్రికాకు, ఆసియాకేగాక ప్రపంచ చరిత్రలో చాలా ముఖ్యమైనది.

సోవియట్ రష్యా ప్రభుత్వం తరఫున శ్రీ షెవదికోవ్, ఘనా శాసన సభకు ఒక సందేశం అందిస్తూ, ఒక ప్రతినిధి వర్గాన్ని రష్యాకు పంపవలసిందిగా ఆహ్వానించారు.

భారత ప్రభుత్వం తరఫున శ్రీయం. జె. దేశాయ్, అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు శ్రీ నిక్సన్ ఈఉత్సవాలకు వచ్చారు.

అల్జీరియా దేశభక్తుల హత్య

అల్జీర్స్, మార్చి 5: అల్జీరియాలో నిన్న ఫ్రెంచి సైన్యాలకు, జాతీయ విప్లవకారులకు జరిగిన రెండు పెద్ద సంఘర్షణలలో 114 మంది విప్లవకారులు మరణించినట్లు తెలిసింది.

పి. డబ్లియు. డి. స్టోరులో సామగ్రి వాడకలోపంపై ప్రభుత్వానికి కనువిప్పు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6: సూర్యాపేటతాలూకాలో మూసీనది ప్రాజెక్టుపని చురుకుగా జరగడం లేదట. ఈ సమస్యపై ప్రభుత్వం చాలా ఆందోళన పడి ఇకనైనా త్వరగా నిర్మాణం జరిగే సౌకర్యాలు చేయించిందని తెలిసింది. ఈ ప్రాజెక్టుకోసం తెప్పించిన సిమెంటు హైదరాబాదు స్టోర్సులో తడిసిపోయిందట. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాలు రెండింటిని అక్కడికి పంపించగా అవి అట్లాగే పడిఉన్నవనీ, పంపులూ, ఇతర పరికరాలూ ఆలనాపాలనా లేకుండా పడిఉన్నవనీ తెలుస్తున్నది. మొత్తంమీద ఈ లోపాలన్నింటినీ సవరించి ఇకనైనా త్వరగా పని జరిపించే కట్టుదిట్టాలను ప్రభుత్వం చేయించింది.

మూసీప్రాజెక్టు నిర్మాణం గురించి, ప్రాజెక్టుల సలహాదారు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ 'ఆంధ్ర పత్రిక' ప్రతినిధికి నిన్న ఇట్లాచెప్పారు:

"సూర్యాపేట తాలూకాలో మూసీ ప్రాజెక్టు పని కొంత మందకొడిగా ఇంతవరకూ జరుగుతూవచ్చింది. పని త్వరగా జరగడానికి అవసరమైన సౌకర్యాలన్నీ ఇప్పుడు ఏర్పాటుచేశారు. అక్కడికి సెలకు వెయ్యేసి టన్నుల బొగ్గు కొత్తగూడెం నుంచి సప్లయి అవుతుంది. విద్యుచ్ఛక్తి యంత్రాలు రెండింటిని అక్కడికి పంపించాము. లారీలు తదితర సౌకర్యాలు కూడా ఏర్పాటయినవి. ఇక పని త్వరగాజరుగుతుందని ఆశిస్తున్నాం."

"ఈ ప్రాజెక్టును నేటి ఉదయం నేను తనిఖీచేసి వచ్చాను. తగినన్ని సౌకర్యాలు లేనందువల్ల పని కొంత మందకొడిగా జరుగుతోందని అక్కడి అధికారి చెప్పారు. కావలసిన సౌకర్యాలన్నీ అక్కడికి అందే ఏర్పాట్లను ప్రభుత్వం ఇప్పుడు చేసింది."

"ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు 1,18,14,000 అవుతుందని అంచనా. హైదరాబాదు - బందరురోడ్‌పై కేటిమట్ల వంతెనకు ఉత్తరంగా ఆరుమైళ్ళలో ఈ ప్రాజెక్టు నిర్మాణస్థలంవున్నది. మట్టికట్టభాగంతోకలసి ఈ డామ్‌పొడవు దాదాపు ఒకమైలుంటుంది. నిర్మాణం పూర్తి అయితే దీనికింద సాలుకు 15 వేల టన్నుల ఆహారధాన్యాలు అదనముగా పండుతవి. ఈ ప్రాజెక్టునిర్మాణం పని 1954 లో ప్రారంభమైంది. ఇక ముందు యీ పని ఇంకా చురుకుగా జరుగుతుందని ఆశిస్తున్నాము."

కాశ్మీర్‌పై విదేశాల్లో జ్ఞానోదయం

ప్రతీకారబుద్ధి లేదని బ్రిటిష్ మంత్రి ధర్మఘన్నాలు

బొంబాయి, మార్చి 5: అమెరికాలోను ఇంకా ఇతరదేశాలలోను, ప్రజలు, ప్రభుత్వాలు గూడా కాశ్మీర్ సమస్యను క్రమక్రమంగా సరిగ్గా అర్థం చేసుకోగల్గుతున్నారని పాటియాలా మహారాజా నేడు ఇక్కడ వికటంచేశారు.

సమితికిపోయిన మన ప్రతినిధివర్గంలో మహారాజాగూడా ఒకరు. ఆయన ఇవ్వాళ్లినే దేశం చేరుకున్నారు. ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భద్రతా సంఘంలో ఆంగ్లో-అమెరికన్ ముఠా రాజ్యాలపై ఖరిని ఖండించారు. భారతదేశం నెత్పేది ఏమిటో వినకుండానే వారు ఒక నిర్ణయానికి రావడం దురదృష్టము; ఆశ్చర్యకరము గూడా అన్నారు.

లండన్‌లో శ్రీమతి విజయలక్ష్మి పండిత్ బ్రిటిష్ విదేశాంగ మంత్రిని కలుసుకొని నేడు మంతనాలు సాగిస్తారు. శ్రీ లాయిడ్ అభ్యర్థనను పురస్కరించుకు నే ఈ మంతనాలు సాగుతున్నాయి. కాశ్మీర్, సైప్రస్, పశ్చిమఆసియా వ్యవహారాలను గురించి ఇవి సాగుతాయని తెలుస్తున్నది.

లార్డ్ హెహం మాటలు

బ్రిటన్‌నుంచి కాంటెర్బరీ పోతూ బ్రిటిష్ కామన్‌వెల్త్‌వ్యవహారాలమంత్రి కలకత్తాలో ఆఫ్రికా విలేఖరులతో మాట్లాడారు. కాశ్మీర్ విషయంలో తాము భారతదేశంమీద కత్తికట్టి పని చెయ్యలేదని కాశ్మీర్ వ్యవహారం తేలడంకోసమే అట్లా వ్యవహరించామని చెప్పారు.

"బ్రిటన్‌కు, భారతదేశానికి మధ్య మంచిస్నేహంవుంది. ఒక్కొక్కప్పుడు స్నేహితులు గూడా వేడి వేడి భావాలు పడుతూవుంటారు. ఇప్పుడు ఇదేజరిగింది. అంతేగాని, బ్రిటన్‌కుగాని, బ్రిటిష్ ప్రజలకుగాని, భారతదేశంతో స్నేహం చెడకొట్టుకోవాలని లేదు. ప్రతీకారబుద్ధి మాలో లేదు" అంటూ కొన్ని ధర్మసన్నాలు వల్లించారు.

శ్రీ సుందరవర్ధితో మంతనాలు

లార్డ్ హెహం కరాచీలో ఆగినప్పుడు శ్రీ సురావర్దీతో మంతనాలు సాగించారు. ఇందుకోసం శ్రీ సురవర్దీ కరాచీ విమానాశ్రయానికి వచ్చి ఈయన్ను కలుసుకున్నారు.

గాజాలో సమితి అధికారం

భారత సైన్యాన్ని వాడకూడదు

హామర్షెల్డ్‌కు లాల్ స్పష్టీకరణ

గాజాలో సమితి సైన్యాధికారం నెలకొల్పుతారని ఊహించి ఇజ్రేలీ సైన్యాలను ఉపసంహరిస్తారనడం తనకు నచ్చలేదని భారతప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్, కొలంబియా ప్రతినిధికి ఊరూటియా సమితి కార్యదర్శికి నిర్మొహమాటంగా చెప్పారని తెలుస్తున్నది.

గాజాలో పరిపాలనకు భారత సైన్యాన్ని వినియోగించడానికి ఒప్పుకోరని శ్రీ లాల్ చెప్పేశారట.

ఇజ్రేలీ సైన్యాలను ఉపసంహరించగానే గాజా అకాబా ప్రాంతాలనుంచి వెంటనే తమ సైన్యాలను స్వదేశాలకు రప్పించుకుంటారని ఇండోనీషియా, యుగోస్లావియా ప్రతినిధులకు కూడా శ్రీ హామర్షెల్డ్‌కు చెప్పారట.

ఈ దేశాల సేనలను ఉపసంహరిస్తే సమితిసైన్యం ఇతరదేశాల బలాలను తెప్పించుకోడానికి అడ్డు ఉండదు కాని, ఈజిప్టు అందుకు సమ్మతించకపోవచ్చు. ఈజిప్టు సమ్మతితోనే సమితి సైన్యం వ్యవహరించాలనే వాదానికి సమితి కార్యదర్శే ఒప్పుకున్నారు.

కర్నూలు కడప కాల్వ

జూన్‌లో సిమెంటు పని పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాదు, మార్చి 6: "కడప - కర్నూలు కాలవకు 73 మైళ్ల పొడవున సిమెంటు చేసే కార్యక్రమం రు 4 కోట్ల ఖర్చుతో యీ జూన్‌తో పూర్తి అవుతుంది. ఇప్పటికి 50 మైళ్ల పొడవున ఈ పని పూర్తి అయింది. దీనికింద 2 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తవి" అని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆయన ఇంకా ఇట్లా వివరించారు: "కడప-కర్నూలు కాలవకింద మొత్తం 5 లక్షల ఎకరాల సాగుకు లాయక్ అయిన ఆయకట్టున్నదని లెక్కలలో ఉన్నది. దానిలో నాలుగు లక్షల ఎకరాలయినా త్వరలో సాగులోకి రాగలవని ఆశిస్తున్నాం."

"సుంకేసుల ఆనకట్ట దగ్గర కాలవలోకి నీళ్లు వచ్చే మార్గాలుకూడా వేరేచోట ఏర్పాటయినవి. కడప-కర్నూలు కాలవ కింద ఉన్న బురద కయ్యలను కూడా బాగుచేయించే కార్యక్రమం అమలు జరుగుతోంది. కర్నూలు- సుంకేసుల రస్తా నిర్మాణం పనినికూడా ఇందులోనే చేర్చడంవల్ల రు. 4 కోట్లదాకా ఖర్చవుతోంది."

తుంగభద్ర ఎగువకాలవ

వచ్చే ఏడు 230 లక్షలు ఇమ్మని కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 6: తుంగభద్ర ఎగువకాలవ పనులకు వచ్చే సాలుకు రు 2 కోట్ల 30 లక్షలు ఇటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిందని తెలుస్తున్నది.

ఈలోగా 1956-57 కి ఈ పనులకు రు 10 లక్షలూ, 1957-58 కి రు 45 లక్షలూ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అడిగిన మొత్తంలో కేంద్ర ప్రభుత్వం ఈ పద్దున ఇచ్చినా దాని సంతో వ్యయంచేయగలమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

ఆల్జీరియా నాయకుని ఆత్మహత్య

ఆల్జీర్స్, మార్చి 5: ఫ్రెంచి అధికారులకు చిక్కిన ఆల్జీరియా ప్రముఖ నాయకులు అయిదుగురిలో బెన్ మెహాదీ లాల్జీ ఆదివారం రాత్రి కైదులో తన చొక్కాను తాడులా చేసి ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకొన్నాడని ఫ్రెంచి పోలీసు అధికారులు ప్రకటించారు.

ఆల్జీరియాలో సమ్మె విఫలమైనందువల్ల నిస్పృహచెంది ఇతడు ఆత్మహత్య చేసుకున్నాడని కూడా పోలీసులు చెప్పారు.

ఆల్జీరియాలో నిన్న 137 మంది విప్లవకారులను ఫ్రెంచి సైనికుల హతమార్చి, 96 మందిని పట్టుకున్నారట.

సింగపూర్‌కు భారత విమాన బహూకరణ

సింగపూర్, మార్చి 5: కొలంబో ప్రణాళిక కార్యక్రమం ప్రకారం భారతదేశంలో నిర్మించిన ఒక హిందూస్తాన్ ట్రైనర్ విమానాన్ని భారత ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వానికి బహూకరించింది. ఇవాళ సింగపూర్‌లో బహూకరణోత్సవం జరిగింది.

కైరో, మార్చి 6: ఆంగ్లో ఫ్రెంచి సైనికదళాక్యంతో ఈజిప్టుదేశం అంతటా అమలుజరిపిన సైనికసమీకరణ ఆజ్ఞను అధ్యక్షుడు శ్రీ నాసర్ ఇవాళ రద్దు చేశారు.

19 మధ్యరకం నీటివనర్లు

డిసెంబరు నాటికి నిర్మాణం పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6: "దాదాపు రు 5½ కోట్ల ఖర్చుతో ఆంధ్రప్రభుత్వం కట్టిస్తున్న 19 మధ్యరకం నీటివనర్ల నిర్మాణం పనిని డిసెంబరు ఆఖరుకి పూర్తిచేస్తున్నాం" అని ప్రభుత్వప్రతినిధి ఒకరు చెప్పారు.

ఎగువపెన్న, రాళ్ళపాడు, పింఛ, దిగువ పగిలేరు ప్రాజెక్టులపని దాదాపు పూర్తిఅయినట్టే. ఉప్పుటేరు, పాలేరు, నక్కలగండి ప్రాజెక్టులపని పూర్తి అయింది. కాశంగి, సిద్దలగండి ప్రాజెక్టుల పనికూడా ఇదివరకే పూర్తిఅయ్యేది కాని రెండుమూడు గాలివానలువచ్చి పని పాడైపోయింది. ఆ ప్రాజెక్టుల పని కూడా త్వరలోనే పూర్తిఅయి మధ్యరకం నీటివనర్ల ఫలితాలు ఈ సంవత్సరం ఆఖరుకు ప్రజల అనుభవంలోకి రాగలవనికూడా ప్రభుత్వ ప్రతినిధి వివరించారు.

అభ్యర్థుల ధరావతు నష్టం

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి రు 29 వేలు రాబడి

లక్నో, మార్చి 5: ఉత్తర ప్రదేశ్ విధానసభ 78 స్థానాల ఎన్నికల ఫలితాలు నేటి మధ్యాహ్నంవరకూ ప్రకటించగా ధరావతుల పద్దునరాష్ట్ర ప్రభుత్వానికి రు 28,750 ఆదాయం వచ్చింది.

ఈ 78 స్థానాల్లో ఓడిపోయిన 115 మంది అభ్యర్థులు ఈ రు 28,750 "విరాళంగా" ఇచ్చారు. (అంటే వీరు ధరావతులు కోల్పోయారు.) ధరావతులు కోల్పోయిన అభ్యర్థుల వివరాలు: 72 మంది స్వతంత్రులు, 17 గురు జనసంఘం అభ్యర్థులు, 12 గురు ప్రజాసోషలిస్టు అభ్యర్థులు, 11 గురు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు, ముగ్గురు రామరాజ్యం పరిషత్తు అభ్యర్థులు.

ఈ స్థానాలకు పోటిచేసిన మొత్తం అభ్యర్థుల వివరాలివి: 114 గురు స్వతంత్ర అభ్యర్థులు; 37 గురు జనసంఘం అభ్యర్థులు; 36 గురు ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థులు; 16 గురు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు; ముగ్గురు రామరాజ్య పరిషత్తు అభ్యర్థులు.

నిప్పైనికప్రాంతంనుంచి కూడా ఇజ్రేల్ తొలగాలి

కృష్ణమీనన్ ప్రకటన: నాసర్‌తో సూయజ్ అకాబాలపై చర్చలు

కైరో, మార్చి 5: ఇజ్రేలీ సేనలు ఈజిప్టు భూభాగం నుంచే కాకుండా, యుద్ధ విరామ సరిహద్దువద్ద నిప్పైనిక ప్రాంతంనుంచి కూడా ఉపసంహరించాలనీ, సైనికోపసంహారణతో పశ్చిమాసియాలో శాంతికి ఆశలూ అవకాశాలతో పాటు కొత్త పరిస్థితికూడా ఏర్పడగలదనీ, అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో చర్చలకు ఇక్కడకు వచ్చిన భారతమంత్రి శ్రీ కృష్ణమీనన్ పత్రికా సమావేశంలో అన్నారు.

ఇండోనీషియా వ్యవహారాలు

మనిలా రాజ్యాల అనవసరపు శ్రద్ధ

వాషింగ్టన్ మార్చి 5: మనిలా సంధిలో ఇండోనీషియాలో లేకపోయినా, ఇండోనీషియా వ్యవహారాలు ఆసంధి రాజ్యాలు పట్టించుకుంటూనే వుంటాయని అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డల్లెస్ నేడు ఇక్కడ వికటం చేశారు.

ఇంతవరకు ఇండోనీయాలో వ్యవహారాలన్నీ అంతరంగికమైనవిగానే వున్నాయి. ఆదేశం కమ్యూనిస్టుల అధిపత్యంలోకి వెడుతుందని నేను అనుకోను అని గూడా చెప్పారు.

శ్రీ డల్లెస్, కాంటెర్బరీలో జరిగిన మనిలా సంధి రాజ్యాల సభకు బయలుదేరారు.

ఒక్క కుటుంబానికి 54 ఓట్లు

మైనూరు, మార్చి 5: హాసనజిల్లా తాలూకాలో శివ మొగ్గకు సమీపంగా ఉన్న బెట్టూరు గ్రామంలో కత వృద్ధుడు దొడ్డహాయకుడు అనే ఆయన అవిభక్త కుటుంబంలో మొత్తం 54 ఓట్లు ఉన్నవి. దొడ్డహాయకుడు, కుమారులు కుమార్తెలు, మనుమలు, మునిమనుమలు అందరు కలసి తమ ఓట్లు చేశారని తెలుస్తున్నది. (స్వ. వి.)

నాలుగున్నర గంటలసేపు ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో శ్రీ కృష్ణమీనన్ గాజా, అకాబాలో కాశ్మీరవాణా, అరబ్-ఇజ్రేలీ సమస్యలు, సరిహద్దులలో శాంతిరక్షణ, సూయజ్‌లో నౌకారవాణా, బ్రిటన్ ఈజిప్టుల సంబంధాలను గురించి చర్చించినట్లు రాయబార వర్గాలవారు భావిస్తున్నారు.

ఈ చర్చలలో భారత రాయబారి శ్రీ అలీనవాజ్ జంగ్ కూడా పాల్గొన్నారు.

చర్చల అనంతరం శ్రీ మీనన్ తమ చర్చలు తృప్తికరంగా జరిగినవని విలేఖరులకు చెప్పారు.

కాశ్మీరును గురించి భారత వాదంపట్ల బ్రిటన్‌లో అపోహలు అభిప్రాయ భేదాలూ ఉన్నాయని శ్రీ మీనన్ అన్నారు.

ఇజ్రేల్ తన సైన్యాలను ఈజిప్టు భూభాగంనుంచే కాకుండా, నిప్పైనిక ప్రాంతాలనుంచి కూడా ఉపసంహరించాలని శ్రీ మీనన్ అన్నారు.

ఇజ్రేల్‌పట్ల భారత దేశానికి విరోధభావంఉన్నదని భావించకూడదన్నారు. భారతదేశం కోరేదల్లా ఒక్కటే; దురాక్రమణ జరిపినవారు బేషరతుగా తమ సంహారించాలి.

కాశ్మీరు విషయంలోనూ ఇదే భారతదేశం కోరుతున్నది.

భారతదేశం ఏం చేస్తోందో చేస్తున్నది. అది ప్రధాన సాధన, అని శ్రీ మీనన్ అన్నారు.

శ్రీ కృష్ణమీనన్ ఇవాళ ఉదయం లండన్‌నుంచి కైరో వచ్చారు.

శ్రీ మీనన్ ఇంకా అస్వస్థులుగా ఉన్నట్లు కనపడ్డారు. విమానం మెల్లగా దిగి, చేతికర్రపై ఒంటిబరువంతా మోపుతూ, మెల్లి మెల్లిగా నడిచి వెళ్లారు.

శ్రీ మీనన్ విమానం దిగుతున్న సమయంలో, కైరోనుంచి బయలుదేరుతున్న కొందరు ఈజిప్షియన్ ప్రయాణీకులు వారినిచూసి చప్పట్లుకొట్టి హర్షధ్వానాలు చేశారు. జవాబుగా శ్రీ మీనన్ శిరస్సు వంచారు.

విమానాశ్రయంనుంచి తిన్నగా శ్రీ మీనన్ భారతరాయబారి కార్యాలయానికి వెళ్లారు. అక్కడనుంచి శ్రీ నాసర్‌తో చర్చలకు వెళ్లారు.

మధ్యాహ్నం చర్చల అనంతరం ఈ రాత్రి స్వదేశానికి ప్రయాణమై విమానంలో వెళ్లారు.

మొదట బెరూట్‌లో దిగి అక్కడ నుంచి వారు బొంబాయికి వెడతారు.

వరంగల్లులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పడే అవకాశం

తెలంగాణాలో సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రభుత్వ నిర్ణయం: మంత్రి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6: "తెలంగాణా ప్రాంతంలో విద్యాబోధన సౌకర్యాలను ఇంకా చాలా ఎక్కువ చేయవలసి ఉన్నది. కనుక రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో తెలంగాణా ప్రాంతంలో సాంకేతిక విద్యా సౌకర్యాలను ఎక్కువగా ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది" అని విద్యాశాఖమంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభిరామారావు నిన్న చెప్పారు.

కలెక్టరు కార్యాలయం కర్నూలుకు మార్పు

కర్నూలు, మార్చి 6: కర్నూలుజిల్లా కలెక్టరు కార్యాలయం నంద్యాలనుంచి కర్నూలుకు మార్పుచేస్తూఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసినది. నంద్యాలలో కలెక్టరు కార్యాలయం మార్చి 25 వ తేదీని మూసివేయడం జరుగుతుంది. ఏప్రిల్ 2 వ తేదీనుంచి కర్నూలులోని రాజభవనంలో పనిచేస్తుంది.

ఆంధ్రరాష్ట్రావిర్భావ సందర్భంలో రాజధాని కర్నూలులో నెలకొల్పినప్పుడు జిల్లాకలెక్టరు కార్యాలయం కర్నూలునుంచి నంద్యాలకు మార్చడం జరిగినది.

వరంగల్లులో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటుచేసే సంగతి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదంటూ మంత్రి ఇట్లా చెప్పారు: "కాలేజి ఇంజనీరింగ్ కళాశాలను వరంగల్లులో ఏర్పాటు చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నవి. హైదరాబాదులో పాలిటెక్నికల్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి విరాళాలు ఇస్తామని స్థానికులు కొందరు ప్రకటించారు. కనుక పాలిటెక్నిక్ శిక్షణా కేంద్రం హైద్రాబాదులోనే ఏర్పాటయ్యే అవకాశం ఉన్నది. దానికి స్థానికులు విరివిగా విరాళాలు ఇస్తారని ఆశిస్తున్నాను. విరాళాలను ఎంతతొందరగా ఆశిస్తుణ కేంద్రాన్ని ఇస్తే అంత తొందరగా ఆశిక్షణ కేంద్రాన్ని హైద్రాబాదులో ఏర్పాటు చెయడానికి వీలవుతుంది."

గుండ్లూరు వద్ద బస్సు ప్రమాదం

పదిమందికి గాయాలు

రాజంపేట, మార్చి 6: రాజంపేట గుండ్లూరు రోడ్‌మీద గుండ్లూరుకు సమీపంగా ఒక ప్రయాణీకుల బస్సు నిన్న ఉదయం చింతచెట్టుకుఢీకొన్నది. బస్సులో ఉన్న 22 మంది ప్రయాణీకులలో పదిమందికి గాయాలు తగిలినవి. వారిలో ఒకరు అయిన వెంకటరెడ్డికి చాల తీవ్రమయిన గాయాలు తగిలి, ప్రమాదకరమైన స్థితిలో ఉన్నారు.

రాజంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ రామచంద్రమీనం ప్రమాదం జరిగిన ప్రదేశానికిపోయి పరిశీలించారు. బస్సు డ్రైవరు బాషాను పోలీసులు అరెస్టు చేశారు. గాయాలు తగిలిన ప్రయాణీకులను ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. (స్వ. వి.)

మదనపల్లిలో చౌక బియ్యందుకాణంకథ

మదనపల్లి, మార్చి 5: ప్రభుత్వం ఒకనెలరోజులపాటు మదనపల్లిలో చౌకబియ్యందుకాణం నిర్వహించినది. ఈ దుకాణం ఏ కారణంచేతనో ఫిబ్రవరి 26 వ తేదిని మూసివేయడం జరిగినది.

చౌకదుకాణంలో శేరుఒకటికి రు. 0-11-6లకు బియ్యం విక్రయించారు. ఈ దుకాణం మూసివేయడంతో బజారులో ధరలు చాల పెరిగినవి. ఇప్పుడు బియ్యం శేరు ఒకటికి రు. 1 నుంచి రు. 1-1-0 వరకు విక్రయిస్తున్నారు. ఇది పేద ప్రజలకు చాల ఇబ్బందిగా ఉన్నది. చౌకదుకాణం తెరిచి ప్రారంభించమని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

మదనపల్లి నియోజకవర్గంలో పోలింగు ఫిబ్రవరి 25 న సమాప్తమైనది. (స్వ. వి.)

ఇజ్రేల్ ఈజిప్టు సరిహద్దు

వాషింగ్టన్, మార్చి 6: ఇజ్రేల్-ఈజిప్టు సరిహద్దులలో శాంతిని కాపాడ్డానికి సమితి సైన్యాన్ని ఉంచాలని సమితికి సూచిస్తూ ఐ సెన్ హోవర్ పక్షకానికి ఒక సవరణను చేర్చి మరి అమెరికన్ సెనేట్ ఆ పక్షకాన్ని ఆమోదించింది.

రిపబ్లికన్ నాయకుడు శ్రీ నోలండ్ ఎంత వద్దన్నా వినిపించుకోకుండా డెమోక్రాట్లు ఈ సవరణను ప్రతిపాదించి సెనేట్ చేత ఆమోదింపచేశారు.

కవిత్వం: కాలజీపాల్లో రాజు

విన్పింతు నాశాకుంతిలం, సుందర్రాండ, రామదాసు రు. 10 (పంగనామము రామచంద్రరావు, బ్రాడీపేట 1/15 గుంటూరు.)

వేలం నోటీసు

జమ్మలమడుగు పంచాయితి

జమ్మలమడుగు పంచాయితి 1957-58 సం॥ తాలూకు దిన మార్కెటు, బస్సు స్టాండు వగైరా యిజారాలు యీ 14-3-1957 తేది. గురువారం మధ్యాహ్నం 3 గం॥ ల నుండి, జమ్మలమడుగు పంచాయితి కార్యాలయమున, ఎగ్జిక్యూటివు అథారిటి వారిచే బహిరంగముగా వేలం వేయబడును. సదరు యిజారాలయొక్క షరతులు మొదలగు వివరములు ఈ పంచాయితి కార్యాలయమున తెలుసుకొనవచ్చును.

(సం) అల్లకొండ వెంకటసుబ్బయ్య,
ఎగ్జిక్యూటివు అథారిటి.
జమ్మలమడుగు, 4-3-57.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
సంఘ సంక్షేమ శాఖ

(1) తెలుగులో అస్పృశ్యతా నివారణమును గూర్చి రచించబడిన ఉత్తమ నాటకములకు, గేయములకు బహుమతుల నిచ్చుటకు ప్రతిపాదించబడినది.

(2) సదరు నాటకములుగాని, గేయములుగాని, స్పుటముగా వ్రాసి, ఆంధ్రప్రదేశ్ సంఘ సంక్షేమ శాఖ డైరెక్టరుకు లేక. 20-3-1957 లోగా చేరునట్లు పంపవలెను.

(3) ఉత్తమ నాటకములుగా నిర్ణయింపబడినవాటికి ప్రథమ బహుమతి రు. 500/- రెండవ బహుమతి రు. 250/- ఉత్తమ గేయములకు ప్రథమ బహుమతి రు. 150/- రెండవ బహుమతి రు. 100/- లు యివ్వబడును.

(4) ఆంధ్రప్రదేశ్ సంఘ సంక్షేమ శాఖ డైరెక్టరు (కిరణాబాదు, హైదరాబాదు) బహుమతులు యిచ్చు విషయములో చేసే నిర్ణయమే, అంతిమము.

ఆంధ్రప్రదేశ్ సంఘ సంక్షేమశాఖ
డైరెక్టరు, కిరణాబాద్,
హైదరాబాదు. 2-3-57.

హస్త సాముద్రికము

నా ఈ పుస్తకము ముద్రవేసి పంపిన మీకు తెలియజేయునది. సుమారు వయస్సు తెలుపబడును. M.O. ద్వారా రు.10 పంపవలెను. మీ హస్త సముద్రకోటుకలో తెలుపబడును. కవటి సుందరరామరెడ్డి, [illegible] (P.O.) నెల్లూరు జిల్లా.

ప్రకటన

[illegible] సోటీసు

[illegible]పట్నం మునిసిపాలిటీ

[illegible] 1957 నకు విశాఖపట్నం [illegible] అవసరమైన సప్లయిలు, [illegible]లకు క్రింద వివరించిన విధముగా [illegible]టకుగాను, 18-3-1957 తేదీ. [illegible] 3 గం॥ ల వరకు విశాఖపట్నం మునిసిపల్ కమిషనరుగారిచే పెండర్లు అందుకొనబడును. పెండరు షరతులు, స్పెసిఫికేషన్లు వగైరాలు గల పెండరు నోటీసు కాపీలు సెట్టు 1-కి రు. 1/- వంతున జరఖాస్తు పెంట చెల్లించి పొందవచ్చును.

(1) బియ్యం తవుడు (2) పులవలు (3) ఎండు గడ్డి (4) సాధారణ స్టేషనరీ సామగ్రి (5) ఇంజనీరింగు స్టేషనరీ సామగ్రి (6) టైప్ రైటింగు స్టేషనరీ సామగ్రి (7) స్టీమ్‌కోలు (8) మిసలేనియస్ సామగ్రి (9) ప్రింటింగు పనులు (10) ఎద్దులకు నాళములు కొట్టుట (11) హిందువుల స్మశానమునకు అడవి కట్టె (12) క్రూడ్ ఆయిల్ (13) ట్యూబులు టైరులు వల్కనైజింగ్ చేయుట.

కే. రామకృష్ణయ్య చౌదరి,
స్పెషల్ గ్రేడ్ కమీషనరు (ఎం.సి.)

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా, ఈపూరుపాలెం పంచాయితికి 1957-58 సంవత్సరమునకు కావలసిన (1) స్టేషనరీ సామానులు (2) మందులు (3) సైకిలిస్టయిల్ మిషను (4) సైటుసాయిలుకొర్టు (5) 1957-58 సం॥ నకు కెట్రోమాక్సు లైట్లు నిలిగించుటకు (6) ఊడ్చిన రబ్బిషును యీ పంచాయితి రబ్బిషు కార్టుతో తీసివేయుటకు మునిసిని, రున్నను, సప్లయిచేయుటకుగాను యీ దిగువ సంతకము చేసిన వారిచే ది 19-3-1957 వ తేది, మధ్యాహ్నము 3 గం॥ ల వరకు సీలువేయబడిన టెండర్లు తీసుకోబడును. టెండరు షరతులు, తిదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

అదే దినము ఉ॥ 8 గం॥ లకు 1957-58 సం॥ రము మార్కెట్టు రుసుములు వసూలు చేసుకు నే హక్కు పంచాయితీ ఆఫీసులో వేలము వేయబడును.

(సం) యం. వి. రాఘవయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అంతర్జాతీయ "చిత్ర ప్రదర్శనశాల"

ఏప్రిల్‌లో హైదరాబాదుకు రాక

హైదరాబాదు, మార్చి 5: 29 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్న ఒక అంతర్జాతీయ చిత్ర ప్రదర్శనము (సంచార చిత్ర ప్రదర్శనశాల) ఏప్రిల్‌లో హైదరాబాదుకు వస్తుంది. ఇప్పుడు అది ఢిల్లీలో ఉన్నది. ఈ ప్రదర్శనలో 500 ప్రసిద్ధ చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. అమెరికా, రష్యా, ఇంగ్లండు వంటి దేశాల చిత్ర కారులు పంపిన చిత్రాలు ఇందులో ఉన్నవి. ఇక్కడికి వచ్చినప్పుడు జూబిలీ హాలులోనో లేక పాత ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోనో ఈ ప్రదర్శనను ఏర్పాటుచేస్తారు.

గద్వాలప్రాంతంలో పర్యటన

గద్వాల, ఫిబ్రవరి 28: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ వ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల ఈ నియోజకవర్గంలోని చింతలకుంటపాలెం, గంగవరపల్లి, ఉప్పేరు, రాయలంపాడు, బిజ్జవరం గ్రామాలలో పర్యటించి కాంగ్రెసు అభ్యర్థులను జలపరచవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిగ్రామంలోను ప్రజలు ఆయనకు స్వాగతంచెప్పి, ఆయన ప్రసంగాలను శ్రద్ధగా విన్నారు.

ఇక్కడజరిగిన బహిరంగ సభలో శ్రీ గోపాలరెడ్డి మహాత్ముని నాయకత్వాన స్వాతంత్ర్యోద్యమంలో కాంగ్రెసు నిర్వహించిన పాత్రను, అనంతరం శ్రీ నెహ్రూ నాయకత్వాన సాధించిన అభివృద్ధిని వివరించారు. శ్రీ టి. నాగప్ప, శ్రీమతి కుమారి రాణీ కూడా ప్రసంగించారు. (స్వ. వి.)

రాష్ట్రంలో పశువుల వ్యాధులు

హైదరాబాదు, మార్చి 4: ఫిబ్రవరి 28 తో అంత్యమైన వారంలో కడప జిల్లా రాయచోటి కమలాపురం తాలూకాలలో 52 పశువులకు దొమ్మవ్యాధి వచ్చి చనిపోయినవి. చిత్తూరు తాలూకాలో ఓరకం వ్యాధి వల్ల 11 పశువులు చనిపోయినవి. గుంటూరు జిల్లా వినుకొండ తాలూకాలో 40 పశువులకి నోరుపాలు జబ్బు వచ్చింది. పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకాలో గాలివ్యాధి ఉన్నది. ఈ ప్రాంతాలన్నింటిలోనూ వ్యాధి నివారణ ఏర్పాట్లు జరుగుతున్నవి.

రెవెన్యూ మంత్రి కార్యక్రమం

హైదరాబాదు, మార్చి 4 రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఈ నెల 7, 8 తేదీలలో తూర్పు, పశ్చిమ, ఉత్తర హైదరాబాదు తాలూకాలలో పర్యటిస్తారు. 9 వ తేదీన వనపర్తి వెళ్తారు, 10 వ తేదీ ఇక్కడికి తిరిగి వస్తారు.

మదరాసులో వేరుశనగ ధరలు

మద్రాసు, మార్చి 5: మద్రాసులోనూ యితర జిల్లాలలోనూ వేరుశెనగధరలు స్థిరంగాఉన్నవి. మార్కెటుకు సరుకురాక తక్కువగాఉండి నిలవలు ఎక్కువగాలేనందువల్ల ధరలు హెచ్చుగలవనే ఆశతో వ్యాపారస్థులు బేరాలుచేయ లేదు. మద్రాసు మార్కెటుకు రోజూ సగటున 300 బస్తాలు సరుకు వచ్చింది. ధరకూడా బాగుగ 1 కి రూ. 3 నుంచి 4 వరకు పెరిగింది. మేలి సరుకు రూ. 169, పెద్దగింజలు రూ. 152 ధరలతో ప్రారంభమై రూ. 162, రూ. 156 లకు ముగిసింది.

బయటఊరి మిల్లుల వ్యాపారస్థులు కదిరి మేలిసరుకు గింజలు 40 టన్నులను నల్ల చెరువువద్ద రూ. 160 వెలకు గురువారంనాడు కొన్నారు. కలకత్తా వర్తకులు ఒకరిద్దరు వనస్పతి సారిగ్రామికులు మద్రాసు దక్షిణ ఉత్తర ఆర్కాడు జిల్లాల కేంద్రాలలో రెడీ నూనెసమీప వాయిదా సరుకులను కొన్నారుగాని విక్రేతలు మార్కెటు ఒడుదుడుకులను దృష్టిలో ఉంచుకొని ఎక్కువ బేరాలు సాగించటానికి ముందుకురాలేదు.

నూనె ధరలు

రెడీ నూనె రూ. 318 మార్చి వాయిదా రూ. 315, ఏప్రిల్ సరుకు రూ. 316 లతో ప్రారంభమై రెడీ సరుకు రూ. 319,/320 మార్చి రూ. 320 ఏప్రిల్ రూ. 324/325 వరకు పెరిగి ముగింపు సమయానికి రెడీ సరుకు రూ. 317, మార్చి 318, ఏప్రిల్ రూ. 323 వరకు తగ్గినవి. ముగింపు వేళకు రెడీ సరుకుసమీప వాయిదా సరుకునకు గిరాకి మందంగా ఉన్నది.

తోళ్లవ్యాపారం

పదునుచేసిన ఆవు చర్మాల సరుకు రాగానే ఎగుమతిదార్లు వాటిని కొనివేయాలని చేస్తూ వచ్చారు.

నీటిబాసెల చర్మాలకు స్థానికంగా గిరాకి ఉండింది. ఫిప్సు సరుకు చాలా మట్టుకు పౌను 1 కి 2 నుంచి 3 అణాలు ఇన్ఫీరియర్ ఫిప్సు 2 నుంచి 4 అణాల వరకు వెలలు ఎక్కువైంది. పదును చేసిన గేదెదూడ, ఆవుదూడ చర్మాలు స్థిరమైన ధరలతో గిరాకి కలిగిఉన్నది అయితే పదునుచేసిన గేదెతోళ్ళ జేరు మందంగా ఉంటుంది. బ్రిటను నుంచి కిప్సుసరుకుకు గిరాకి మందంగా ఉండిరన్ సరుకులో కొంత బేరాలు జరిగాయి. 5/5½ పౌనులు 8/8½ పౌనుల రన్, ఫ్లాప్సు, ఫిప్సు రకాలకు బ్రిటను నుంచి 48 పెన్నులు 48 పెన్నులవలలతో గిరాకి ఉన్నది. ఫిప్సు సరుకు బేరం కష్టంగా ఉండే తక్కువ వెలలకు బేరాలు ఉంటూ వచ్చాయి. 5¼ పౌనుల ఫిప్సు 39 పెన్నులు 8½ పౌనులు 10/12 పౌనులు 34, 32 పెన్నుల వెలలతో ఉండినవి అయితే షిప్పర్లు ఒక పెన్ని ఎక్కువగా కావాలన్నారు. మార్కెట్లలో సరుకురాక బేరాలు మామూలుగా ఉంటూ వచ్చాయి.

బీగంపేట రైలుస్టేషనులో దోపిడీదార్ల అరెస్టు

కొందరు పరారీ: ఆరు తుపాకులు పోలీసుల స్వాధీనం

హైదరాబాదు, మార్చి 5: సమీపంలోని ఒక ఊళ్లో దోపిడీ చెయ్యడానికి వెళ్తూండగా సుహమ్మద్ ఖాన్నూ, ఇంకా ఇద్దర్ని బీగంపేట రైలుస్టేషనులో పోలీసులు ఈ నెల 3 వ తేదీన అరెస్టు చేశారు. ఇంకా కొందరు పోలీసుల బారినుంచి తప్పించుకుపోయారు.

ఈ మహమ్మద్ ఖాన్ ఇది వరకు సైన్యంలో పనిచేశాడట.

తెలంగాణా జిల్లాలలో చాలా దోపిడీలు చేసిన కొందరున్న ముఠా ఒకటి పక్క గ్రామంలో దోపిడీ చెయ్యడానికి ఆయుధాలతో వెళ్తున్నదని పోలీసులకు తెలియ వచ్చిందట. అంతట పోలీసులు బీగంపేట రైలుస్టేషనుకు వెళ్లి కాపలా కాచారు. స్టేషనులోకి రైలు వచ్చే ముందు మహమ్మద్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. తోటాలతో నిండుగా ఉన్న రైఫిల్ ఒకటి అతనివద్ద దొరికిందట. సైనికుడు ధరించే పాదుగాటి కోటుకింద దానిని భద్రంగా దాచాడు. అతనిని పోలీసులు అరెస్టు చేస్తూండగా అతని అనుచరులు పారిపోవడానికి ప్రయత్నించారట. పోలీసులు వారి వెంట వెళ్లి మహమ్మద్ ఖాజాఅబుల్ నబీ అనే వారిని అరెస్టు చేశారు. ఈ ముఠాలోని మరికొందరుతప్పించుకుపోయారు.

అరెస్టుచేసినవారిని జిల్లా మేజస్ట్రేట్ కోర్టులో పోలీసులు హాజరుపెట్టగా 14 రోజులు పోలీసుల నిర్బంధంలో ఉంచవలసిందిగా ఆయన ఉత్తరువు లిచ్చారు. అరెస్టయినవారి సమాచారాన్ని పురస్కరించుకుని మరి 6 రైఫిల్స్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పారిపోయినవారి కోసమూ, ఇంకా మాటున ఉన్న ఆయుధాల కోసమూ పోలీసులు దేశమంతటా అన్వేషణ జరుపుతున్నారు. ఈ సందర్భంలో అరెస్టయిన వారిపై రెండు నేరాలను నమోదుచేశారు.

శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘం

గుంటూరు, మార్చి 8: శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘం ఆధ్వర్యాన గతనెల 17 వ తేదీ నుంచి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఒక ప్రచార బృందం వైజ్ఞానిక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

నిరు ఏలూరు, భీమడోలు, ద్వారకా, తిరుమల, తాడేపల్లిగూడెం నిడదవోలు, కాకినాడ, ద్రాక్షారామం కోటిపల్లి, పిఠాపురం, తుని మొదలైన పట్టణాలలో పర్యటించి నగర సంకీర్తనలు, ఉపన్యాసాలు, బుర్రకథలు నిర్వహించారు. ప్రతిచోట ప్రజలు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంతో పాల్గొంటున్నారు.

కాకినాడ శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో జరిగిన సభకు శ్రీయుతులు బులుసు సాంబమూర్తి, బులుసు వెంకటేశ్వర్లు ప్రభృతులుహాజరయ్యారు. పిఠాపురంలో శ్రీ వారణాశి సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

వేదాంత జ్ఞానసభా వార్షికోత్సవం

నల్లగొండ, మార్చి 4: శ్రీ సనాతన వేదాంతజ్ఞానసభ 31 వ వార్షికోత్సవం ఈ నెల 16, 17, 18 తేదీలలో నల్లగొండతాలూకా తేరేదుపల్లి గ్రామంలో శ్రీ విద్యాప్రకాశానందస్వామి అధ్యక్షతను జరుగుతుందనీ, శ్రీయుతులు విద్యానంద, సహజానంద, జొన్నలగడ్డ సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగిస్తారనీ సభ కార్యదర్శి శ్రీ ఎన్. శ్రీకంఠం ప్రకటించారు.

మద్రాసు వార్తలు

మద్రాసు, మార్చి 4: మద్రాసు కార్పొరేషను పుష్పప్రదర్శనాన్ని యీరోజునుంచి మరి మూడురోజులు అధికారులు పొడిగించారు. ప్రవేశం ఉచితం.

* * *

మద్రాసు, దక్షిణ రైల్వే డిప్యూటీ చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. కే. వర్మ, ఉద్యోగంనుంచి విరమిస్తూ మార్చి 2 వ తేదీనుంచి సెలవు మీద వెళ్లారు.

* * *

శవాలను స్మశానాలకు చేరవేసే కార్పొరేషను శకటం 1-1-57 వ తేదీ నుంచి ప్రజాఉపయోగానికి యివ్వడం జరగలేదు. ఆశకటాన్ని మళ్ళీ 1-3-57 తేదీనుంచి శవవాహక సేవకు పంపుతున్నట్లు అధికారులు ప్రకటిస్తున్నారు.

ప్రొద్దుటూరులో దొంగతనాలు

ప్రొద్దుటూరు, మార్చి 2: గతనెల 25 వ తేదీన బెరుళ్ళబజారులో శ్రీ ఎలిశెట్టి జంకటసుబ్బయ్యశ్రేష్ఠి గృహంలో దొంగలుపడి సుమారు 2½ వేల రూపాయిల విలువగల వెండి వస్తువులు, వస్త్రాలు తీసుకువెళ్లారు. మైనేబజారులో రాజారాం సోదరుల దుకాణంలోకూడా 1 వ తేదీన దొంగతనం జరిగింది. సుమారు 2 వేల రూపాయిల విలువచేసే 18 చేతిగడియారాలు పోయినాయి.

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఖుద్దూస్ సాహెబ్, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ షెరాఫ్ సాహెబ్ దర్యాప్తుజరుపుతున్నారు. (స్వ. వి.)

విశాఖపట్నంలో శ్రీ రామకృష్ణ జయంతి

విశాఖపట్నం, మార్చి 4: భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస 122 వ జయంత్యుత్సవం మహారాణిపేట రామకృష్ణ మఠంలో మార్చి 2, 3 తేదీలలో జరిగింది. రెండు రోజులూ భజనలు ముందలైనవి జరిగాయి.

రెండవ రోజున సాయంకాలం ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. సభలో స్వామీజీ, విద్వాన్ శ్రీ కంటి జోగిసోమయాజి, శ్రీమతి శాంతికౌశల్, శ్రీ ఐ. ఆర్. శాస్త్రి, శ్రీమతి డబ్ల్యు. వి. రాజేశ్వరి, శ్రీ సి. మహదేవన్, అగ్నిహోత్రులు శ్రీ గోపాలస్వామి, శ్రీ యన్. డి. మల్లయ్య ప్రసంగించారు. శ్రీమతి కృష్ణఅగర్వాల్, శ్రీమతి సుగంధిరామన్ గాన సభ జరిపారు.

పామర్రులో క్రైస్తవ మహాసభలు

పామర్రు, మార్చి 6: గుడివాడ తాలూకా పామర్రు గ్రామంలో దేవునిసంఘ పెంతెకోస్తు క్రైస్తవ మహాసభలు మార్చి 13 నుంచి 17 వ తేదీవరకు జరుగుతాయి.

రాజమండ్రిలో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ

ఐ. ఎల్. టి. డి. కార్మికుల వినతి

రాజమండ్రి, మార్చి 2: పట్టణ ఐ. ఎల్. టి. డి. కార్మికులు ఇటీవల డాక్టరు కర్నల్ రాజు అధ్యక్షతను సమావేశమై తమసంఘాన్ని కంపెనీ అధికారులు గుర్తించనందుకు అసంతృప్తి ప్రకటించారు.

కంపెనీలో ఉద్యోగాలిచ్చేటప్పుడు లోగడ పనిచేసి విరమించుకున్న కార్మికుల బంధువులకు ప్రత్యేక సౌకర్యాలు కలిగించాలనీ, కార్మికుల వయస్సును ధృవపరుస్తూ మేజస్ట్రేట్లు ఇచ్చే పత్రాలను అధికారులు గుర్తించాలనీ సమావేశంలో కోరారు.

కార్మికులలో వ్యాపిస్తున్న నిరుద్యోగసమస్యను పరిష్కరించేందుకు వెంటనే పట్టణంలో అగ్గిపెట్టెల ఫ్యాక్టరీని నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అల్లాడుపల్లెలో పశుప్రదర్శనం

ప్రొద్దుటూరు, మార్చి 2: జమ్మలమడుగు ప్రాంతీయాభివృద్ధిశాఖ ఆధ్వర్యాన అల్లాడుపల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన పశుప్రదర్శనకు శాసన సభ్యుడు శ్రీ బి. రామారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

సభకు జిల్లాకలెక్టరు శ్రీ సయ్యద్ అహమ్మద్ అధ్యక్షతవహించారు. శ్రీ రామారెడ్డి తమ ప్రసంగంలో ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలలో గ్రామాభ్యుదయ కార్యక్రమాలకిచ్చిన ప్రాముఖ్యాన్ని వివరించారు. సభాధ్యక్షుడు పశుప్రదర్శనవల్ల కలిగే ప్రయోజనాలను తెల్పారు.

జమ్మలమడుగు ఆర్. డి. బి. శ్రీ ఆర్. సత్యనారాయణరావు, పశువైద్యశాఖాధికారి, ప్రణాళికాశాఖాధికారి తదితర ప్రభుత్వోద్యోగులు ప్రదర్శనకు హాజరయ్యారు.

ప్రాంతీయ అభివృద్ధి శాఖాధికారి శ్రీ అబ్దుల్ రషీద్ వందనసమర్పణం చేశారు. (స్వ. వి.)

భారత్ ఈజిప్టు వాణిజ్యం

విస్తృతం చేయడానికి ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 5: ప్రస్తుతం ఈజిప్టు భారతదేశాలమధ్య జరుగుతున్న వాణిజ్యాన్ని, యింకా ఎక్కువ చేసే విషయమై, ఈజిప్టియన్ ప్రతినిధివర్గం, భారతప్రభుత్వ వాణిజ్య, వినిమయ వస్తూత్పత్తి పరిశ్రమలశాఖ అధికారులతో చర్చించారు.

ఈజిప్టియన్ వర్తక ప్రతినిధివర్గంలో మొత్తం 6 గురు సభ్యులున్నారు. ఈ ప్రతినిధివర్గానికి మొయిదీ నాయకుడు. ఈయన ఈజిప్టు వాణిజ్య మంత్రిత్వశాఖ సహాయకార్యదర్శి. ఈ చర్చలలో, ఢిల్లీలోని ఈజిప్టు రాయబారి డా॥ ముస్తాఫాకెమెల్ కూడా పాల్గొన్నారు. ఈజిప్టు ప్రతినిధివర్గం యీచర్చల సందర్భంలో భారతదేశం, ఈజిప్టు పత్తిని ఎక్కువగా కొనాలని, అలా అయినట్లయితే, భారతదేశంలో తయారవుతున్న వస్తువులను ఈజిప్టు యిప్పటికన్నా అధికంగాకొనే విలు కలుగుతుందని చెప్పారట.

ఈచర్చలు రేపుకూడా జరుగుతాయి. రేపటి చర్చలలో, ఈజిప్టుప్రతినిధివర్గం, ఈజిప్టు భారతదేశంలోకొన్ని వస్తువులకు మూల్యాన్ని, ఈజిప్టు ద్రవ్యమానంలోనే తీసుకోవాలని, బ్రిటను, అమెరికాలు, ఈజిప్టు తాలూకు స్టర్లింగ్, డాలర్ నిల్వలను బంధించివేయడంవల్ల ఈజిప్టు విదేశీద్రవ్యస్థితి చాలా క్లిష్టంగా ఉన్నదని కోబట్టి, యీ పద్ధతికి ఒప్పుకోవాలని అడుగుతారని తెలుస్తున్నది.

భారతదేశంలో చర్చలు పూర్తిచేసుకొని, యీ ప్రతినిధివర్గం, సిలోన్, బర్మా, ఇండోనీషియా, జపానులకు వెడుతోంది.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 6:

బంగారు వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా

పేట్లబంగారం తులం	రు. 106-14-0
మూస బంగారు	రు. 105-4-0
సీమవెండి తులం 100 కి	రెడి 180-8-0
చిల్లర ధర	రు. 1-14-0

వేరుశనగ

(551 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు మెషిన్ సేల్సుటాక్సుతో సహా

డిపెంబరు	రు. 156-163
వేరుశెనగనూనె ఎక్సుపెల్లర్ బిలో 500 పౌ.) రెడిచిల్లర ధర	8% 822

పెంకొయనూనె (37½ పౌనులు సేల్సుటాక్సు అదనం,

అంబుమార్కు	రు. 29-8-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా	30-4-9
రాజా	రు. 29-8-9

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ.)	రు. 325-0-0
సేలం 'లోటస్ స్వస్తిక్' బ్రాండు 37½ పౌ.	26-0-9

పంచదార

సామర్లకోట (2 అండరు)	94-9-0-94-15-0

న్యూయార్క్ దూది

మే వాయిదా ధరలు

న్యూయార్క్, మార్చి 5: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర	35.17
నేటి ముగింపు ధర	35.08

ఎడ్లధరలు

గుడ్లవల్లేరు, మార్చి 4: మార్చి 1 వ తేదీ శుక్రవారం ఇక్కడ జరిగిన పశువుల సంతలో ఎడ్లధరలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

మొదటి రకం—ఒంగోలు:	
పాలపళ్ళవి-గిత్తలు	రు. 415-525
2-4 పళ్ళు చేసినవి	550-615
6 పళ్ళు చేసినవి	625-800
పూర్తిగా పళ్ళుచేసినవి	850-1250
రెండవరకం—జెళవాలి:	
పాలపళ్ళవి-గిత్తలు	రు. 290-375
2-4 పళ్ళు చేసినవి	425-515
6 పళ్ళు చేసినవి	520-600
పూర్తిగా పళ్ళుచేసినవి	625-800

తూర్పు పంజాబ్‌లోని కోహాటక్ ప్రాంతంనుంచి దిగుమతిచేసిన ముర్రా జాతి విత్తనపుదున్నపోతులు 600-800 (స్వ. వి.)

మైసూరులో పిల్లల గ్రంథాలయం

మైసూరు, మార్చి 5: మైసూరు గోటర్క్లబ్ యాజమాన్యంక్రింద పిల్లల కోసం ఒకగ్రంథాలయం క్రిందటి ఆదివారం ప్రారంభించడమైనది. ఆ సందర్భంలో జరిగినసభకు మైసూరు మహారాజావారి కుమార్తె పదిసంవత్సరాల వయస్సు కలిగిన కుమారి గాయత్రీదేవి అధ్యక్షతవహించినది.

కుమారి గాయత్రీదేవి అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పినది: "పిల్లలకు ఆటపాటలతోపాటు గ్రంథపఠనం కూడా అత్యంతావశ్యకం. చిన్నతనంలో నేర్చినది. తెలుసుకొన్నది జీవితంలో శాశ్వతంగా నిలచిపోతుంది. ఇటువంటి సందర్భాలు (గ్రంథాలయ ప్రారంభం) పిల్లలకు పండుగలతో సమానమైనవి. ఇంకా ఇట్టిగ్రంథాలయాలు అనేకం కావాలని మనం కోరవలసి ఉన్నది." (స్వ. వి.)

క్రీడారంగం:

ఆఖరి క్రికెట్ టెస్టులో దక్షిణాఫ్రికా గెలుపు

అయిదు టెస్టుపోటీలలో ఇంగ్లండుతో డ్రా

పోర్ట్ ఎలిజబెత్, మార్చి 5: ఇక్కడ జరిగిన ఆఖరి క్రికెట్ టెస్టులో దక్షిణాఫ్రికా ఈరోజున 18 పరుగులతేడాతో ఇంగ్లండును ఓడించినది. ఈపర్యాయం దక్షిణాఫ్రికా, ఇంగ్లండులకు జరిగిన అయిదు టెస్టు పోటీలలో దక్షిణాఫ్రికా రెండు, ఇంగ్లండు రెండు గెలుపొందినవి. ఒకటి డ్రా అయినది. మొత్తంమీద ఈ టెస్టు పోటీలు డ్రా అయినట్లు.

ఆఖరి టెస్టు స్కోరువివరాలు:

దక్షిణాఫ్రికా: 164, 134.

ఇంగ్లండు: 110, 180.

ఇంగ్లండు రెండవఇన్నింగ్సులో దక్షిణాఫ్రికా జాలరు బ్రేథ్‌వేట్ 78 పరుగులకు 6 వికెట్లుతీసుకొని తనజట్టుకు విజయంచేకూర్చి పెట్టాడు.

ఆకాశవాణి

శుక్రవారం, మార్చి 8

హైదరాబాద్
(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7. తె. వా. 7-15 కార్యక్రమ వివరణ, 7-45 క. వా. 8. ఆంగ్ల వా. 8 15 హిందీ. వా. 8-30 బెంగాలీబాయ్, 8-45 భజలే.

మ॥ 12-30 గీత్, భజన్, 12-50 మ.వా. 1 మహిళా సమాజం 1-45 నాదస్వరం, 1-50 తె. వా.

సా॥ 5-30 భజలే, 5-40 స్థానిక ప్రకటనలు, 5-45 హిందూస్థానీ సంగీత పాఠం, 6. గాంధీ చర్చ (హిందీ), 6-10 బెంగాలీబాయ్. 6-30 గ్రామసీమ 7. తె. వా. 7-15 గ్రామసీమ, 7-30 మద్రాసు ఎవలె 9. ఆంగ్ల వా. 9-15 ఉ. వా. 9-30 గీతావళి 9-45 బెంగాలీ బాయ్, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 7-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, (హిందీ పాటలు) 7 తె. వా. 7-15 గాంధీచర్చ, 7-30 వీణ, 8 ఆం. వా.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు, 1 గీతమంజరి, 1-30 వాద్య సంగీతం, 1-40 హిం వా. 1-50 తె వా. 2 క్లారినెట్, 2-10 ఉన్నతపాఠశాలలకు, 2-40 క్లారినెట్, 2-50 ప్రాథమిక పాఠశాలలకు.

సా॥ 5-30 యామర్తి సరోజిని, 6 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు ఎవలె 9 ఆం వా. 9-15 కర్ణధారి (నాటిక) 9-30 సుగమ్ సంగీత్ (మద్రాస్ నుండి రిలే) 9-50 వాద్యసంగీతం 10 ఉప్పలపాటి సూర్యనారాయణ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(319.1, 31.28 మీటర్లు)

ఉ॥ 6-50 స్వాగతం, 6-55 కార్యక్రమ వివరణ. 7. వాద్య సమ్మేళనం, 7-15 తె. వా. 7-30 నాదస్వరం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1. మాదర్ నిరప్పి. 1-30 గీతమంజరి, 1-40 హిం. వా, 1-50 గీతమాలిక, 2. తె. వా. 2-10 ఉన్నతపాఠశాలలకు, 2-40 వయొలిన్, 2-50 ప్రాథమిక పాఠశాలలకు.

సా॥ 5. పాశ్చాత్య సంగీతం, 5-30 ఆర్. ఆర్. మూర్తి, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గోటువాద్యం, 6-45 తిరుపత్తూర్ భాగ్యలక్ష్మి 7-15 తె. వా, 7-30 ఎం. ఎస్. రాజం, 9. జంత్ర సమ్మేళనం, 9-15 నాట్టుపాడల్ గళ్, 9-30 సుగమ్ సంగీత్, 9-50 వాద్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-25 స్వాగతం 6-35 ఎన్నికల ఫలితాలు (ఆంగ్లం) 6-40 ఎన్నికల ఫలితాలు (తమిళం) 6.50 ఎన్నికల ఫలితాలు (తెలుగు) 7 తెలుగున వా॥ 7-15 సుగమ్ సంగీత్ 7-30 (ఎ) వలె 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1 గ

కాజాస్థాన్‌లో—సకుటుంబ సపరివారంగా, ఓటు ఇవ్వడానికి.

కాంగ్రెసదే పైచేయి

మైసూరులో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిపై స్వతంత్రుని గెలుపు

న్యూఢిల్లీ, మార్చి 6: మైసూరు శాసనసభకు మాండ్య నియోజకవర్గంనుండి పోటీచేసిన మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. చెన్నయ్య 1875 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈయనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి. యస్. బొమ్మెగౌడ గెలుపొందారు. ఒరిస్సా, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. అయినా ఇంతవరకూ తెలిసిన ఫలితాలనుబట్టి, కేరళ నహా అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెసుపక్షం నుండంజ వేస్తోంది. మధ్యప్రదేశ్ లో ప్రకటితం కావలసిన 161 స్థానాలలోనూ ఇక 42 స్థానాలలో కాంగ్రెసు విజయం సాధిస్తే, ఈ రాష్ట్రంలో కాంగ్రెసుపక్షానికి పూర్తి బలం వచ్చినట్లే.

లోక్‌సభకు సుచేతా ఎన్నిక

[illegible] స్వల్పలో నే [illegible] ప్రకటిం[illegible]

[illegible] స్వతంత్రుల [illegible]పతు గల్లంతు

[illegible]ఢిల్లీ, మార్చి 6: న్యూఢిల్లీ [illegible] నియోజకవర్గం నుంచి లోక్‌సభకు [illegible] కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి సుచేతా [illegible]లాని ఎన్నికయినారు.

మొత్తం వోట్లు	192684
పడిన మొత్తం వోట్లు	104161
శ్రీమతి సుచేతా కృపలాని (కాం)	76,540
శ్రీ కేశవరాజ్ మోదక్ (జనసం)	22726
శ్రీమతి సురుచరాణ్‌కార్ (స్వ)	8771
శ్రీ పి. పి. అగర్వాల్ (స్వ)	877
చెల్లని వోట్లు	247

చివరి ఇద్దరు అభ్యర్థులు ధరావతు కోల్పోయారు.

శాసనసభకు మాత్రమే గెలుపు

లోక్‌సభకు మాత్రం తానుపిళ్లే ఓటమి

తిరువేంద్రం, మార్చి 6: తిరువేంద్రం లోక్‌సభ నియోజక వర్గంలో కేరళ రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ పట్టం తానుపిళ్ళే ఓడిపోయారు. కమ్యూనిస్టులు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఎస్. ఈశ్వరఅయ్యర్ గెలుపొందారు.

మొత్తం వోట్లు	192684
పడిన మొత్తం వోట్లు	104161
శ్రీమతి సుచేతా కృపలాని (కాం)	76,540
శ్రీ కేశవరాజ్ మోదక్ (జనసం)	22726
శ్రీమతి సురుచరాణ్‌కార్ (స్వ)	8771
శ్రీ పి. పి. అగర్వాల్ (స్వ)	877
చెల్లని వోట్లు	247

చివరి ఇద్దరు అభ్యర్థులు ధరావతు కోల్పోయారు.

79 ఓట్ల తేడాతో కాంగ్రెసు గెలుపు

చండీఘర్, మార్చి 6: పంజాబు రాష్ట్ర శాసనసభకు భటిండా నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హర్భజన్‌లాల్ 9 ఓట్ల తేడాతో గెలిచాడు.

అతనికి 16025 ఓట్లు, ఇతని ప్రత్యర్థి (స్వతంత్ర) 15946 వచ్చాయి. ఈ ఇద్దరు గాక, ఇంకా ఇద్దరు ఆ నియోజకవర్గంలో పోటీచేశారు.

మైసూరు

ఈరోజు ప్రకటితమైన బొమ్మిడి ఫలితాలలోనూ ఏడుస్థానాలు కాంగ్రెస్ గెలుపొందింది. తక్కిన రెండు స్థానాలకు ఒక ప్రజాసోషలిస్టు, ఒక స్వతంత్రుడు నెగ్గారు. ఐతే, ఈరోజు [illegible] తెలుసుకోవలసింది—ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చెన్నయ్య ఓటమి. ఈయనతో కాంగ్రెస్‌నుండి తొలగించిన శ్రీ జి. ఎస్. బొమ్మెగౌడ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. శ్రీ గౌడకు 17,910 ఓట్లు, శ్రీచెన్నయ్యకు 16,035 ఓట్లు వచ్చాయి. వీరితో పాటు పోటీచేసిన సోషలిస్టు అభ్యర్థికి 4809 ఓట్లు రావడంవల్ల ధరావతు పోయింది.

హోస్కోట్ నియోజకవర్గం నుండి ముద్రాసు, మైసూరురాష్ట్రాలలో ఇదివరకు మంత్రిగాఉన్న డాక్టర్ ఆర్. నాగన్నగౌడ స్వతంత్ర అభ్యర్థిపై గెలుపొందారు. తిపుటూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ తిమ్మెగౌడపై ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ కె. పి. రేవన్న సిద్దప్ప 4 వేల ఓట్లబలంతో నెగ్గారు.

కేరళలో ఇంకో ఇద్దరు మహిళల ఎన్నిక

ఐతే, కుంత, మన్వి నియోజకవర్గాలలో కాంగ్రెస్‌పక్షం తరఫున పోటీ చేసిన శ్రీమతి మీర్జాంకర్ వసంతలత, శ్రీమతి రాజేశ్వరి గెలుపొందారు. వీరి ఎన్నికతో కేరళ శాసనసభకు ఎన్నికైన మహిళలు ముగ్గురయ్యారు.

మద్రాసులో పోటీ

ఆరణిలో పోటీ కాంగ్రెస్ విజయం

ఉత్తరఆర్కాట్ జిల్లాలోని ఆరణి నియోజకవర్గంలో పోటీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దొరైస్వామి రెడ్డియార్ ప్రస్తుత కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ కె. కన్నన్‌ను 1200 ఓట్ల తేడాతో ఓడించారు. క్రిందటి ఎన్నికలలో కామన్వెల్ పక్షంతరఫున శ్రీ కన్నన్ శాసనసభకు నెగ్గి, ఇప్పుడు కాంగ్రెసు తరఫున పోటీచేశారు.

కరైకుడి నియోజకవర్గంలో పోటీ కాంగ్రెస్ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యం. ఎ. ముత్తియ్యచెట్టియార్ 1858 ఓట్ల తేడాతో నెగ్గారు.

ముద్రాసు శాసనసభకు ఈ రోజు ప్రకటించిన ఎన్నికల ఫలితాలనుబట్టి ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు, ఒక పోటీ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు.

బెంగాల్‌లో తొలివిజయం స్వతంత్రునిది

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ దేవ్ ప్రకాశ్‌రాయ్ కాంగ్రెసు, కమ్యూనిస్టు పక్షాల అభ్యర్థులపై నిజయం పొందారు. ఈ రాష్ట్రంలో ఇంతవరకూ తెలిసిన మూడుస్థానాలలోను రెండు స్వతంత్రులు, ఒకటి కాంగ్రెసుకు వచ్చాయి. కాంగ్రెసుకు వచ్చిన స్థానం పోటీలేకుండా వచ్చింది.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు

రాష్ట్రం	స్థానాలు	కాం.	కమ్యూ.	పి.ఎస్.పి.	జనసం.	స్వ.	ఇతరులు	మొత్తం
ఆంధ్రప్రదేశ్	43	4	—	—	—	—	—	4
అస్సాం	12	2	—	—	—	—	—	2
బీహారు	55	2	—	—	—	—	—	2
బొంబాయి	66	—	—	—	—	—	—	—
కేరళ	18	1	—	—	—	—	1	2
మధ్యప్రదేశ్	36	1	—	—	—	—	—	1
మద్రాసు	41	6	—	—	—	1	1	8
మైసూరు	26	2	—	—	—	—	—	2
ఒరిస్సా	20	—	—	—	—	—	—	—
పంజాబు	22	1	—	—	—	—	—	1
రాజస్థాన్	22	—	—	—	—	—	—	—
ఉత్తరప్రదేశ్	86	—	—	—	—	—	—	—
బెంగాల్	34	—	—	—	—	—	—	—

రాష్ట్రసభలకు నెగ్గిన అభ్యర్థులు

రాష్ట్రం	స్థానాలు	కాం.	కమ్యూ.	పి.ఎస్.పి.	జనసం	సో.	స్వ.	ఇతరులు	మొత్తం
ఆంధ్రప్రదేశ్	301	154	18	1	—	18	8	21	205
అస్సాం	108	43	2	4	—	—	6	3	58
బీహారు	330	8	—	1	—	—	—	—	4
బొంబాయి	396	38	—	3	—	—	3	6	50
కేరళ	126	11	7	6	—	—	1	—	25
మధ్యప్రదేశ్	288	108	—	8	7	3	7	4	127
మద్రాసు	205	19	1	—	—	—	3	3	26
మైసూరు	208	35	—	1	—	—	4	—	40
ఒరిస్సా	140	10	—	—	—	—	3	7	20
పంజాబు	154	54	3	1	1	—	5	1	65
రాజస్థాన్	176	14	—	—	—	—	—	—	14
ఉత్తరప్రదేశ్	430	68	—	11	1	6	9	—	90
బెంగాల్	238	1	—	—	—	—	—	2	3

ఒరిస్సాలో కాంగ్రెసుకు 19 లో 10 స్థానాలు

ఈ రాష్ట్రంలో ఫలితాలు కొద్దిగా మాత్రమే తెలిశాయి. కాని వీటివల్ల పోటీ చాలా తీవ్రంగా ఉందనిమాత్రం తెలుస్తుంది. ఇంతవరకూ 19 స్థానాల ఫలితాలు తెలిశాయి. వీటిలో పది కాంగ్రెసుకూ, గణతంత్ర పరిషత్ 7, స్వతంత్రులు రెండు స్థానాలు గెలుపొందారు. ఈ రాష్ట్ర శాసనసభ్యులసంఖ్య 140. ఈరోజు ప్రకటితమైన ఐదింటిలోనూ నాలుగు స్థానాలు కాంగ్రెస్ కే దక్కాయి.

మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్ లో ఇక తెలియవలసిన 161 స్థానాలలోనూ 42 స్థానాలను కాంగ్రెసు సంపాదించుకొంటే, ఈ రాష్ట్రంలో కాంగ్రెసుపక్షం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పూర్తి బలం చేకూరుతుంది. ఈ శాసనసభ స్థానాలు మొత్తం 288. ఈరోజు తెలిసిన 17 స్థానాలలోనూ 15 స్థానాలు కాంగ్రెసుకే వచ్చాయి. దీనితో ఈ పక్షం బలం 108 అయింది. తక్కిన రెండు స్థానాలలో ఒక జనసంఘ అభ్యర్థి, ఒక స్వతంత్రుడు నెగ్గారు. ఈ ఇద్దరు అభ్యర్థులతో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థులుఇద్దరు ప్రస్తుత శాసనసభ్యులే, నెగ్గిన కాంగ్రెస్ వారిలో ఉపమంత్రి శ్రీ దాశరథ లాహోరైన్, శ్రీ ఎం. వి. ఘులే, స్వామి కృష్ణానంద్ ప్రభృతులున్నారు. వీరు ప్రస్తుతం శాసనసభ్యులుగా ఉన్నవారే.

శాసనసభలో ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించే కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఘులే హిందూమహాసభ అభ్యర్థి శ్రీ జస్‌దీప్ సింగ్‌పై 1500 ఓట్ల తేడాతో నెగ్గారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులకూ ధరావతుపోయింది.

జనసంఘ్, పి.ఎస్.పి.లపై కాంగ్రెస్ ముస్లిం విజయం

సాగర్ నియోజకవర్గం నుండి శాసనసభకు కాంగ్రెస్ తరఫున పోటీచేసిన మహమ్మద్ షాఫీఅహమ్మద్ సుభ్రాతి గెలుపొందారు. ఈయనతో జనసంఘం ప్రజాసోషలిస్టు సభ్యులు, ఇద్దరు స్వతంత్రులు పోటీచేశారు. శ్రీ సుభ్రాతి ప్రస్తుత శాసనసభ్యుడు కూడా.

ఒరిస్సాలో 5 స్థానాలలో 4 కాంగ్రెసుకే

ఈరోజు తెలిసిన ఐదు శాసనసభ స్థానాలలోనూ కాంగ్రెసు పక్షానికి నాలుగు స్థానాలు లభించాయి. కటక్ నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బిరేకృష్ణ మిత్ర తిరిగి ఎన్నికయ్యారు. ఈయనతో పోటీచేసిన ప్రజా సోషలిస్టు అభ్యర్థికి ఈయనకన్నా 10967 ఓట్లు తక్కువ వచ్చాయి; స్వతంత్రానికి ధరావతు పోయింది.

అస్సాం కమ్యూనిస్టు నాయకుని ఓటమి

ఈ రోజు తెలిసిన మూడు శాసనసభా ఫలితాలలోనూ రెండు కాంగ్రెసుకు, ఒకటి స్వతంత్రునికి వచ్చాయి. ఈ రాష్ట్రం ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఫణీ బోరా ప్రస్తుత కాంగ్రెసుపక్ష పార్లమెంటు సభ్యుడు శ్రీ జెవకాంతి బారువాతో చేసిన పోటీలో ఓడిపోయినట్లు అనధికార వార్తలవల్ల తెలుస్తోంది.

ముస్లిం లీగ్ అభ్యర్థుల చిత్తు

కేరళలో శాసనసభకుమలబార్ నుండి పోటీపెట్టిన ఇద్దరు ముస్లిం లీగు అభ్యర్థులూ ఓడిపోయారు. ఇదివరకునుంచీ కాంగ్రెసు స్థానాలైన మీనాబిర్, నదుముంగుతి, ఎట్టామనూర్, తోడుపుజ పులలో తిరిగి కాంగ్రెసువారే నెగ్గారు. కొడువల్లిలో ముస్లింలీగు అభ్యర్థిని కాంగ్రెస్ అభ్యర్థి గోపాలన్ కుట్టి నాయర్ 8400 ఓట్ల తేడాతో చిత్తు చేశారు.

ఇద్దరు కమ్యూనిస్ట్ అభ్యర్థుల విజయం

తిరువేంద్రం జిల్లాలోని మేడు మన్నాడ్ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యస్. యస్. పన్నాడన్ రాతిర్ గెలుపొందారు. రివల్యూషనరీ సోషలిస్ట్‌పక్ష అభ్యర్థికన్నా ఈయనకు 12700 ఓట్లు ఎక్కువ వచ్చాయి. కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు ధరావతు కోల్పోయారు.

మలబార్ లోని పెరంబ్రానుండి కూడా కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందారు. కాంగ్రెస్, ముస్లింలీగ్, అభ్యర్థులు ఓడిపోయారు.

ప్రజాసోషలిస్టు విజయం

పులియున్నూర్ నియోజకవర్గంలో ప్రజాసోషలిస్ట్ అభ్యర్థి శ్రీ జోసెఫ్ చాజికట్టు తిరిగి ఎన్నికయ్యారు. ఈయనతో పోటీ చేసిన మలబార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. యం. చాండీకి ప్రజాసోషలిస్టు పక్షంకన్నా, 690 ఓట్లు తక్కువ వచ్చాయి.

బొంబాయిలో కాంగ్రెసుకు 7 స్థానాలు

ఈరోజు తెలిసిన 12 బొంబాయి శాసనసభా స్థానాల ఫలితాలలో ఏడు కాంగ్రెసు పరమయ్యాయి. కోలాపూర్ జిల్లాలో రెండు స్థానాలును, బోలాపూర్, ఉస్మానాబాద్ జిల్లాలలో చెరి ఒక స్థానాన్నీ కార్మిక కర్షక సమితి అభ్యర్థులు గెలుపొందారు. వీరిని సంయుక్తమహారాష్ట్ర సమితి సమర్థించింది. బెల్గాం నుండి ప్రజాసోషలిస్ట్ అభ్యర్థి విజయం పొందారు.

మరొక సమితి అభ్యర్థి ఎన్నిక

గువంత్వాడి, నియోజకవర్గంలో సంయుక్తమహారాష్ట్ర సమితి అభ్యర్థి గెలుపొందారు. కొని నియమాల సంబంధించిన కొన్ని కారణాలవల్ల ఈఫలితం అధికార పూర్వకంగా ప్రకటితం కాలేదు. సమితి అభ్యర్థికి 39,394 ఓట్లు, ప్రస్తుత శాసనసభ కాంగ్రెస్ పక్ష సభ్యునికి 3,283 ఓట్లు వచ్చినట్లు తెలుస్తోంది.

ఉత్తరప్రదేశ్‌లో జనసంఘ్ తొలి విజయం

ఇస్సౌలీ నియోజకవర్గం నుండి శాసనసభకు జరిగిన ఎన్నికలో జనసంఘంఅభ్యర్థి శ్రీగయాబక్ష్ ఎన్నికయ్యారు. ఈయనతో పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శాంబాలి ప్రస్తుత శాసనసభ్యుడు కూడా. ఈ రోజు తెలిసిన వార్తలప్రకారం కాంగ్రెసుకు ఏడు స్థానాలు, ప్రజాసోషలిస్టులకు మూడు, సోషలిస్టులకు రెండు స్థానాలు లభించాయి. సోషలిస్టు అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు.

ప్రజాసోషలిస్టు గెలుపు

అగోటా నియోజకవర్గంనుండి ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ జగ్‌బీర్ సింగ్ కాంగ్రెసు తరఫున పోటీచేసిన ప్రస్తుత శాసనసభ్యుడు మధురాప్రసాద్‌ను, మరిద్దరు అభ్యర్థులనూ ఓడించారు.

పాదాబాద్ నుండి సోషలిస్టు, కాంగ్రెస్‌పక్షాల తరఫున పోటీచేసిన వారిద్దరూ ప్రస్తుత శాసనసభ్యులే. సోషలిస్టు అభ్యర్థి శ్రీ టీకారాం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఆప్రాఫ్ అలీఖాన్‌ను, మరిరుపురినీ ఓడించాడు.

ఇద్దరు పత్రికా రచయితల విజయం

పంజాబ్ శాసనసభకు నెగిసినవారిలో ఇదరు పత్రికారచయితలు ఉన్నారు. వీరికువురూ కాంగ్రెస్ పక్షం తరఫున పోటీచేసినవారే. సంగ్‌రూర్ నియోజకవర్గంనుండి శ్రీ రాజేందర్ సింగ్, చండీఘర్ నుండి సర్దార్ నిరంజన్‌సింగ్ శాలిబ్ నెగ్గారు. శ్రీ రాజేందర్ సింగ్‌కు కమ్యూనిస్టు అభ్యర్థికన్నా 919 ఓట్లు ఎక్కువ వచ్చాయి. నేతాజీ సుభాష్ చంద్రబోస్ సహచరుడు శ్రీ శాలిబ్ కమ్యూనిస్టు అభ్యర్థికన్నా 4194 ఓట్లు అధికంగా సంపాదించారు.

పోటీచేసిన 7 గురిలో 5 గురికి ధరావతు నష్టం

గుర్దాస్‌పూర్ జిల్లాలోని తరీవాల్ నియోజకవర్గంలో మాజీ అకాలీ దళ సభ్యుడు సర్దార్ హర్భజన్‌సింగ్ ఘుమాన్ ఎన్నికయ్యారు. ఈయనతో ఆరుగురు అభ్యర్థులు పోటీచేశారు. ఈ పోటీచేసినవారిలో ఏ గురికి ధరావతు పోయింది.

పంజాబ్‌లో తెలిసిన 7 స్థానాలూ కాంగ్రెసుకే

ఈరోజు పంజాబ్ శాసనసభకు తెలిసిన 7 స్థానాలనూ కాంగ్రెస్ పక్షమే గెలిచింది. నెగ్గినవారిలో ప్రస్తుత శాసనసభ్యులు దేవదాత్ పురి శ్రీ రాంకిషన్, దేవ్‌రాజ్ ఆనంద్ ఉన్నారు.

మాస్టర్ తారాసింగ్ అంజఉందని చెపుతూన్న ఇద్దరు అభ్యర్థులు ఓడిపోయారు.

వీరిలో ఒక ప్రజాసోషలిస్టు అభ్యర్థి కూడా ఉన్నారు.

అన్నిపక్షాల ధరావతులు పోగొట్టిన కాంగ్రెస్ మహిళ

ఢిల్లీ, మార్చి 6: గోరల్‌పూర్ జిల్లాలోని చిల్లుపూర్ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి కైలాస్‌పతి కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్ట్, జనసంఘ్, రామరాజ్యపరిషత్, స్వతంత్ర అభ్యర్థులను ఓడించారు. ఈ మెకు 13,183 ఓట్లురాగా, కమ్యూనిస్టు అభ్యర్థి 5054ఓట్లువచ్చాయి. ఈ మెతో పోటీచేసిన మిగతాఅభ్యర్థులందరికీ ధరావతుపోయింది.

ఈ మె నెగ్గడంతో శాసనసభకునెగ్గిన మహిళలు నలుగురయ్యారు. ఈ నలుగురూ కాంగ్రెసుపక్షానికి చెందినవారే.

అలహాబాద్ నుండి రెండు స్థానాలను కూడా కాంగ్రెసే సాధించింది. కాని కొన్ని అడ్డంకులవల్ల ఫలితంమాత్రం ప్రకటితం కాలేదు.

ఒరిస్సాలో స్వతంత్రుని విజయం

నయాఘర్ నియోజకవర్గంనుండి స్వతంత్ర అభ్యర్థి శ్రీ కృష్ణచంద్రసింగ్ మాంధాత కాంగ్రెసు అభ్యర్థిపై 1500 ఓట్ల తేడాతో నెగ్గారు.

అస్సాంలో మరిరెండు కాంగ్రెస్ విజయాలు

జొగాంగ్ ద్విసభ్య నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థులు ఇద్దరూ గెలుపొందారు. శ్రీ దేవకాంతబారువా, మహేంద్ర హజంకా కాంగ్రెసు పక్షం తరఫున పోటీచేశారు.

మైసూరులో మరో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

తీర్థహల్లి నియోజకవర్గంనుండి శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ. ఆర్. బదరీశారాయణన్ గెలుపొందారు. ఈయనకు 28,181 ఓట్లు, సోషలిస్టు అభ్యర్థికి 14,557 ఓట్లు వచ్చాయి.

బొంబాయిలో జనతా పరిషత్ విజయం

అహమ్మదాబాద్ జిల్లాలోని దండీకా నియోజకవర్గంనుండి బొంబాయి శాసనసభ జనతాపరిషత్ అభ్యర్థి శ్రీ శంభేల్ ద్వారకదాస్ అమృతలాల్ గెలుపొందారు. ఈయనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయారు. విరిరుపురికి రేజా 409 ఓట్లు.

మద్రాసులో కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులగెలుపు

రామనాథపురం జిల్లాలోని తిరుపాట్టియూర్ నియోజకవర్గం నుండి మద్రాసు శాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. వి. శాంక్కలింగం నెగ్గారు. ఈయనతో కమ్యూనిస్టు, ద్రవిడ మున్నేట్ర కజగం, స్వతంత్ర అభ్యర్థులు పోటీచేశారు.

కిరయం నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థి శ్రీ డి. యస్. అతిమూలం మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యారు. ఈయనకు 33,097 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 23,503 ఓట్లు వచ్చాయి. మరొక స్వతంత్ర అభ్యర్థి ధరావతు పోయింది.

కమ్యూనిస్ట్ తొలి విజయం

కోయంబత్తూర్ జిల్లాలోని పెరుందురై నియోజకవర్గంనుండి శాసన సభకు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యస్. కె. పళనిస్వామి గెలుపొందారు. మద్రాసు శాసన సభ ఎన్నికలలో కమ్యూనిస్టు పక్షానికి కలిగిన తొలి విజయం ఇదే. ఈయనతో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మాణిక్యముదలి కన్నా ఈయనకు ఏడువేలకు పైగా ఓట్లు వచ్చాయి. శ్రీ పళనిస్వామి ప్రస్తుత శాసన సభ్యుడు.

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసుతు

మొఘల్ సరాయ్ నియోజకవర్గం నుండి ఉత్తర ప్రదేశ్ శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ క్యాంలాల్ తిరిగి ఎన్నికయ్యారు. ఈయనకు 18,260 ఓట్లు, ప్రజాసోషలిస్టు అభ్యర్థికి 6,165 ఓట్లు వచ్చాయి. మరో ముగ్గురు స్వతంత్రులు కూడా పోటీ చేశారు.

గెలవండి రు. 75,000 పోటీ నెం. 116-E. రిజిష్టర్ నెం. 57.

మొదటి బహుమతి (అలా కరక్టుకు) రు. 65,000 రెండవ బహుమతి (మొదటి 3 నెంబర్లు కరక్టుకు) రు. 10,000. ప్రతి ఎంట్రీ రు. 1; 6 ఎంట్రీలకు రూ. 5. ముగింపు తేది 22-3-57 ఫలితముల తేది 2-4-57. 5 నుండి 9 వరకుగల అంకెలను వాడిన అంకెను వాడకుండ మొత్తము చేసినతో 35 రావలెను. బహుమతులు పనులనుబట్టి మారుతుండును. ఫలితములకు అతి. పాదా కాగితముమీద ఎంట్రీలు పేసి ఎంట్రీ ఫీజుతోడ ఎం. ఒ. లేక అస్ క్రాస్డ్ బి.పి.ఒ. లో పంపవలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

GOVIND PUBLICATION (A. P.) Vepery, MADRAS-7.

నెం. 114-H ఫలితం: 9-11-10-8-12-; 1 వ బహుమతి రు. 1621 (29 మందికి) 2 వ బహుమతి రు. 414-0-0 (41 మందికి).

ప్రసుతం భారతదేశంలో పర్యటిస్తున్న కౌటార్ (అరేబియా) రాజు షేక్ అలిబిన్ అబ్దుల్లా అల్ సని—రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌తో

సంగారెడ్డి 2 స్థానాలకు కాంగ్రెసేతరుల గెలుపు

జనరల్ స్థానానికి స్వతంత్రుడు రిజర్వుస్థానానికి నిమ్నజాతి అభ్యర్థి ఎన్నిక

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, మార్చి 6: రాష్ట్ర శాసనసభకు సంగారెడ్డి నియోజకవర్గంనుంచి జనరల్‌స్థానానికి స్వతంత్ర అభ్యర్థి శ్రీ కృష్ణమాచారి రిజర్వు స్థానానికి నిమ్నజాతి సమాఖ్య అభ్యర్థి శ్రీ అంతయ్య కొద్ది మెజారిటీతో ఎన్నికైనారు.

వోట్ల వివరాలు:

(జనరల్) శ్రీ కృష్ణమాచారి	24864
శ్రీ జి. రామిరెడ్డి (కాం)	22185
శ్రీ నారాయణరెడ్డి (కర్షక కార్మిక)	7160
(రిజర్వు) శ్రీ అంతయ్య	18658
శ్రీ లక్ష్మణకుమార్ (కాం)	17417

మొత్తంమీద పోలయినవోట్లు 95870 ఇందులో చెల్లనివోట్లు 5091. మొత్తం నియోజకవర్గ వోటర్ల సంఖ్య 108388.

శాసనసభలో పార్టీల బలాబలాలు ఇప్పుడు యిలా వున్నాయి.

రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు 164, కమ్యూనిస్టు 18, పి. యస్. పి. 1, స్వతంత్రులు 8, నిమ్నజాతి సమాఖ్య 1 జాతీయపక్షం 19, సోషలిస్టులు 12. సభాపతితో కలుపుకుంటే ఇప్పటికి 208 స్థానాలైనాయి. ఇంకా 98 స్థానాలకు ఫలితాలు రావాలి.

1956 వ సంవత్సరపు మంటనుంచి కొనుగోలు చేసిన దానికంటె, 1957 వ సంవత్సరపు మంటనుంచి తయారు కావలిసిన తక్కువ నంబర్ల బ్యారను పొగాకు స్పష్టముగా తక్కువే అని రైతులకు తెలియజేయు కరపత్రములను ఐ. యల్. టి. డి కంపెనీ వారు 1956 సంవత్సరపు సమయంలో మొదలు ప్రారంభములో మంచి పెట్టి యున్నారు.

అధిక వర్షములచేతనూ, తదితర ప్రతికూలమైన వాతావరణ పరిస్థితుల వల్లనూ, కొన్ని ప్రాంతములలో పక్షీయితనూ పొగాకు మంట చాలాభాగము బ్యారను క్యూరింగుకు పనికిరాకుండా పోయినది.

క్యూరింగుల నుండి ఎక్కువ శాతములో చాల తక్కువరకపు పొగాకు తయారగు చున్నది. యీ అంతులేని తక్కువరకపు పొగాకుకు ఐ. యల్. టి. డి. కంపెనీవారికి కాతాదాతులు లేకపోవుటచేత, యీ తక్కువరకపు పొగాకును కొనలేకపోవుచున్నారు. యీ కారణంగా కొన్ని డిపోలలో బేళ్ల ఎక్కువగా తిప్పివేయ బడుచున్నవి.

నాణ్యతగలిగి, మంచి రంగు వచ్చు ఆకును మాత్రమే బ్యారనులో క్యూరింగు చేయవలసినదని రైతులకు గట్టి నలహా నివ్వడమైనది.

రైతులకు సహాయము చేయుకొరకు ఐ. యల్. టి. డి. కంపెనీవారు వర్జీనియా ఎండు పొగాకును కొనుగోలు చేయుటకు సంసిద్ధులై యున్నారు. బ్యారను క్యూరింగుకు పనికిరాక, గట్టితనము కలిగిన ఆకును రాళ్ళమీద ఎండకట్టవలసినదిగా రైతులకు నలహా నివ్వడమైనది. గుల్లాకులు, మొక్క చివరిభాగమందున్న పిలకాకులు, తెగులు తగిలిన ఆకులను ఎండు పొగాకుగా, తయారుచేయకూడదు (రాళ్ళులమీద ఎండపెట్టగూడదు.)

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంటు కంపెనీ లిమిటెడ్

(బిటిక దీపులలో స్థాపితమైనది)

గంటల పంచాంగం

శ్రీదుర్ముఖ సం॥ ఫాల్గున శు॥ షష్ఠి 1957 సం॥ మార్చి 7 గురువారం
శు॥ షష్ఠి రా 6-8 భర 12-49 వర్జ్యం రా 1-12 ల 2-51 కు.
శు॥ సప్తమి మార్చి 8 శుక్రవారం
శు॥ సప్తమి రా 5-48 కృత్తిక 13-8 వర్జ్యం రా 5-39 ల కు.

ఆంధ్రపత్రిక
ఒకరే యని యెంచరిందిని
నరవర యప్రియము తన మనంబున కగు దా
నొనరింతు నవిపేయమునికి
పరరాయణము పరమరర్థ వచనములెల్లన్
(మహాభారతము)

శ్రీదుర్ముఖ సం॥ ఫాల్గున శు॥ షష్ఠి
గురువారం

మరొక స్వతంత్ర రాజ్యావతరణ

ఆఫ్రికా ఖండంలో మరొక స్వతంత్ర, ప్రజాస్వామిక రాజ్యం అవతరించినది. 'స్వర్ణ తీరం' స్వాతంత్ర్యం పొందడంతో ఆఫ్రికా ప్రజల జీవితంలో స్వర్ణయుగం ప్రారంభమైనదనే చెప్పవచ్చును. దాదాపు నూటపన్నెండు సంవత్సరాల క్రితం ఈ దేశంపై బ్రిటన్ రాజకీయాధిపత్యం ఏర్పడింది. ఐదు శతాబ్దాల క్రితం యూరప్ దేశాల వ్యాపారస్థులు ఈ ప్రాంతంలో ప్రవేశించారు. ఈ దేశ సంపదను స్వప్రయోజనానికి వినియోగించుకున్నారు. దేశంలో జరిగిన అభివృద్ధి పనులుమాత్రం చాలా తక్కువ. 1844-వ సంవత్సరంలో బ్రిటనుకు ఈ దేశ పరిపాలనాధికారం పూర్తిగా సంక్రమించింది. అప్పట్నుంచీ బ్రిటిష్ ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రజల ఆర్థికస్థితిని బాగుచేయడానికి కృషి చేస్తూనే వున్నది. దాదాపు నూరు సంవత్సరాల బ్రిటిష్ పరిపాలన క్రింద పొందిన అభివృద్ధి అంత చెప్పుకోతగ్గదే కాకపోయినా, ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం ఈ దేశ అభివృద్ధి విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అంగీకరింపక తప్పదు.

1850-వ సంవత్సరంలో ఈ వలస దేశానికి మొదటిసారిగా బ్రిటిష్ ప్రభుత్వం ఒక చట్టసభను ఏర్పాటుచేసింది. ఈ సభలో 'గోల్డుకోస్టు' ప్రజలకు వుండిన ప్రాతినిధ్యం నామమాత్రమే అయినా, ఆ తరువాత క్రమక్రమంగా అమలు జరుగుతూ వచ్చిన రాజ్యాంగ సంస్కరణలకు ఇదే ప్రాతిపదిక అయింది. పది సంవత్సరాల క్రితమే ఈ చట్టసభలో ఆఫ్రికన్లకు మొదటిసారిగా సంఖ్యాబలం లభించింది. అటుతర్వాత ఎనిమిది సంవత్సరాలకు గోల్డుకోస్టు అంతటికీ ఒకే చట్టసభ, స్వపరిపాలనాధికారంతో, స్థానిక ప్రజానాయకులతో మంత్రిమండలి ఏర్పడింది. ఈ సంస్కరణలను కొందరు ప్రతిఘటించినా, బ్రిటిష్ ప్రభుత్వం ఏ పక్షమూ వహింపక ఈ ప్రాంతాన్ని ఏకరాజ్యంగా, ఏక ప్రభుత్వంక్రింద ఏర్పాటుచేయడానికే ప్రయత్నించినది. ఈ విషయంలో బ్రిటిష్ అధికారుల ప్రవర్తన ప్రశంసింపతగివున్నది. 'ఆ శాంతి' తెగ అసంతృప్తిని ఆధారం చేసుకొని చిన్న చిన్న స్వతంత్రరాజ్యాలను ఏర్పాటు చేయక, టోగోలాండ్‌ను కూడా కలిపి 'ఘనా' రాజ్యాన్ని ఏర్పాటుచేశారు.

ఈ నూతన స్వతంత్రరాజ్య అభివృద్ధికి కావలసిన సంపత్తి అంతా ఉన్నది. సాధనలే లేవు. దేశం పారిశ్రామికంగాను, విద్యావిషయికంగానూ చాలా వెనుకబడివున్నది. దేశ ఆదాయం దాదాపు ఎనిమిది కోట్ల పౌనులు. ఖర్చు కూడా దాదాపు అంతా ఉంటున్నది. ఎగుమతి దిగుమతి వ్యాపారం కూడా చాలా అనుకూలంగా ఉంటున్నది. దేశంనుంచి ఎగుమతి అయ్యే సరుకుల విలువ సుమారుపదికోట్లపౌనులుండగా దిగుమతుల విలువ తొమ్మిదికోట్ల పౌనులకు తక్కువగానే ఉంటున్నది.

దేశ సర్వతోముఖ అభివృద్ధికి కావలసిన విద్యుచ్ఛక్తి, నీటిపారుదల ప్రాజెక్టులు చెప్పుకోతగ్గవి ప్రస్తుతం ఏమీ లేవు. ఈ రెండు సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ఘనాకు యితర రాజ్యాల సహాయం, సహకారం అత్యవసరం. కామన్వెల్తు రాజ్యాలు, అమెరికా ఘనా ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి అనేకవిధాల సహాయపడగలవు. ఘనా ప్రధాన మంత్రి పరిపాలనానుభవం, దూరదృష్టిగల రాజకీయవేత్త. ప్రజల పరిపూర్ణ విశ్వాసాన్ని పొందినవాడు. స్వతంత్ర రాజ్యాల శుభాకాంక్షలతో, ప్రజాస్వామిక రాజ్యాల తోడ్పాటుతో ఈ నూతనరాజ్యం సత్వరంగా సర్వతోముఖ అభివృద్ధి పొంది ఆఫ్రికా ఖండానికి ఆశాజ్యోతియై ప్రకాశింపగలుగుగాక!

తాయ్‌లాండ్‌లో డెనిష్ అతిథులు

అకస్మాత్తుగా స్వదేశానికి ప్రయాణం

బాంకాక్, మార్చి 6: తాయ్‌లాండ్ ప్రభుత్వం ఆహ్వానంపై వచ్చిన డెన్మార్కు ప్రధానమంత్రి శ్రీ హాన్సన్, రాకుమారుడు శ్రీ ఏక్సెల్ శనివారం ఉదయం మొదలైన కార్యక్రమాలన్నీ రద్దుచేసుకుని అకస్మాత్తుగా ఇవాళే స్వదేశానికి ప్రయాణమై విమానంలో వెళ్ళిపోయారు.

ప్రభుత్వ భవనంలో ఏర్పాటయిన విందు మొదలైనవి వీరు ఎందుకు రద్దుపరుచుకున్నారో, ఒకరోజు ముందే అకస్మాత్తుగా ఎందుకు బయలుదేరి వెళ్ళిపోయారో వారు కాని తాయ్‌లాండ్ అధికారులు కాని చెప్పడంలేదు.

తాయ్‌లాండ్‌లో మార్చి 2 నుంచీ అసాధారణస్థితి ఏర్పడినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

దేశాన్ని కమ్యూనిజం ప్రమాదం నుంచి కాపాడ్డానికి అసాధారణ పరిస్థితిని ప్రకటించినట్లు తాయ్ వైమానిక దళానికి చెందిన ఎయిర్ మార్షల్ ఫుయెన్ రోపపకాన్ ప్రకటించారు.

వీరు, తాయ్‌లాండ్ పోలీసు బలాల సర్వాధికారి జనరల్ ఫాదో ఇత్రియానంద్ సిరిమనంగ శీలపక్షింలో ఉపాధ్యక్షుడు, కార్యదర్శి పదవులకు రాజీనామాలు ఇచ్చారట. జనరల్ ఫాదో విశ్రాంతికోసం అమెరికా వెడతారని బాంకాక్ పత్రిక ఒకటి తెలుపుతోంది.

పెట్రోల్‌లారీ బోల్తా

12 మంది మృతి

కలకత్తా, మార్చి 6: అసన్సోల్‌కు మూడు మైళ్లలో ఒక గ్రామంలో నిన్న రాత్రి 180 గాలన్ల పెట్రోల్ తీసుకు వెడుతున్న ఒక లారీ ఒక దుకాణంవద్ద బోల్తాపడి పెట్రోల్‌కు దుకాణానికి నిప్పంటుకొని 12మంది మృతిచెందారు. 18 మంది గాయపడ్డారు. దుకాణం పూర్తిగా దగ్ధమైపోయింది. దుకాణంలో ఉన్నవారు తొమ్మిదిమంది కాలిచనిపోయారు.

దుకాణముందు 85 ఏళ్ల ఒక వృద్ధుడు లారీ క్రింద పడినందువల్ల లారీ డ్రైవరు వెంటనే బ్రేకులు వేశాడు. దానితో లారీ బోల్తా కొట్టింది. పెట్రోల్ దుకాణంపైనా లోపలి మనుషులపైనా చింది నిప్పంటుకొంది. లారీ కిందపడి చనిపోయినవారిలో డ్రైవరు ఒకరు.

సమితి హంగరీసంఘం

న్యూయార్కు, మార్చి 6: హంగరీలో పరిస్థితులను గురించి పరిశీలించడానికి ఐక్యరాజ్యసమితి నియమించిన ప్రత్యేకసంఘం అమెరికాలో పని మొదలుపెట్టుకుంది. త్వరలో ఈ సంఘం [illegible]

నాడు-నేడు

శ్రీ ఖాసా సుబ్బారావు

భారతదేశంలో సహాయ నిరాకరణోద్యమం అతి ఉచ్చస్థాయిలో కొనసాగిన రోజులలో జాతీయ ప్రయోజనాలను భంగపరిచే వర్గప్రయోజనాలు మత దురభిమానాలు మచ్చుకైనా లేవు. జాతీయ శ్రేయస్సాధన అనే మహాదాశయంకోసం ప్రజలందరూ కలిసిమెలిసి పనిచేశారు. అందువల్ల పంకుచిత దురభిమానాలు, వర్గ విచక్షణ తెరమరుగున పడిపోయాయి. మహాత్మా గాంధి గుజరాతీ వైశ్యుడైనా, ప్రాంతీయ, కులాభిమానాలకు అతీతుడై, భారతజాతి ఏకైక నాయకుడుగా అన్నివర్గాల, మతాల ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నాడు. నాడు భారతజాతి పురోభివృద్ధికి ప్రారంభమైన నిర్మాణాత్మక కృషి భారత ప్రజల సమైక్యతకు ప్రతిబింబం.

గత చరిత్రను ఒక్కసారి స్ఫురణకు తెచ్చుకుంటే, నా స్మృతి పథంలో మెలగే తొలి సంఘటన రష్యా-జపాన్ యుద్ధం. ఆ యుద్ధంలో రష్యాపై జపానుగెలుపు దేశంలోని యువజనులలో నవచైతన్యాన్ని రేకెత్తించింది.

పశ్చిమ రాజ్యాల దాస్య శృంఖలాల నుంచి విముక్తిపొందాలనే భావం ప్రజలలో తొలిసారిగా తీవ్రంగా ఏర్పడింది. ఈ స్వాతంత్ర్యపిపాస తొలిసారిగా బెంగాలులో పొడుకొన్నది. శ్రీ అరవింద ఘోష్ స్వాతంత్ర్య శంఖారావాన్ని తొలిసారిగా పూరించాడు. ఆ రోజులలో ఆయన 'వందేమాతరం' అనే ఆంగ్ల దినపత్రికకు సంపాదకత్వం నిర్వహిస్తున్నాడు. ఆ రోజులలో ఆ పత్రిక వెలబడకపోనీ అని వాకు బాగా జ్ఞాపకం. కానీ ఆ రోజులలో యువకులమైన మాకు ఆ కాని దొరకడమే ఎంతో కష్టమయ్యేది. చిన్న పిల్లలకు డబ్బు విషతుల్యం అనే సిద్ధాంతంగల తల్లిదండ్రులు వద్దీలో పెరిగినవాళ్లం. అయితే ఆ పత్రికను చదవాలనే కాంక్ష మలో తీవ్రంగా వుండేది. మేము కొందరం చేరి ఒక క్లబ్బు ఏర్పాటు చేసుకొని ఆ పత్రిక కొనడానికి అవసరమైన డబ్బును వసూలు చేసేవాళ్ళం. ప్రతి రోజు సాయంత్రం బడి వదిలి పెట్టగానే ఊరుచివర ఒకనిర్జనస్థలంలో చేరి, ఒకరు ఆ పత్రికను చదువుతూంటే, మిగిలిన వాళ్ళందరూ శ్రద్ధగా వినేవాళ్లం. అందులోని అనేక విషయాలు మాకు సరిగా బోధపడకపోయినా, ఆ పత్రికలోని విషయాలను వింటూన్నంతసేపు జాతీయవ్యవహారాలలో మేమూ పాల్గొంటున్నట్లుగా అనిపించేది. ఆవిధంగా మాలో స్వాతంత్ర్యపిపాస తొలిసారిగా రేకెత్తింది.

ఆ రోజులలో ఉపాధ్యాయులు ఇప్పటికంటే కడు దీనస్థితిలో వుండేవారు. అయితే వారు ప్రజల గౌరవ మర్యాదలకు పాత్రులై, సంఘంలో మంచి పలుకుబడి కలిగివుండేవారు. విద్యార్థులు తమ గురువులను విశేష భక్తి, ప్రేమలతో గౌరవించేవారు. ఆ రోజులలో హెడ్మాస్టర్ని చూస్తే అందరికీ గడగడే. నగరాలలో విశ్వవిద్యాలయాలు ఏర్పడిన తర్వాతనే విద్యార్థికి అధ్యాపకునికీ మధ్యవుండే అగాధం తొలిగిపోయింది. ఉదాహరణకు ప్రెసిడెన్సీ కళాశాలలోకి తొలిసారిగా అడుగుపెట్టిన విద్యార్థికి పైప్రాణాలు పైనే ఎగిరిపోయినట్లనిపించేది. అక్కడి విద్యార్థులు దుస్తులను ధరించడంలోనేమి, కీలిలోనేమి, అధ్యాపకులను ఒక్కొక్కప్పుడు మించివుండడంవల్ల పల్లెటూరునుంచి క్రొత్తగా ఆ కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థికి విద్యార్థులెవరో, లెక్చరర్లుఎవరో, ప్రొఫెసర్లు ఎవరో తెలుసుకోడం కష్టమయ్యేది.

ఆ రోజులలో కళాశాల అధ్యాపక వర్గంలో యూరోపియనులు ఎక్కువ మంది వుండేవారు. బ్రిటిషు విశ్వవిద్యాలయాలలో తక్కువ రకం అధ్యాపకులకు సైతం ఇక్కడి విద్యాశాఖలో ఉన్నత పదవులు లభించేవి. భారతీయులైనవారు మహామేధావులు, సమర్థులయినా సరే, ఎన్నో సంవత్సరాలు కష్టపడ్డా, పైఉద్యోగాలు లభించడమనేది చుక్కలుగా సంభవించేది. భారత ఉపాధ్యక్షులు డాక్టర్ యస్. రాధాకృష్ణన్ ప్రెసిడెన్సీ కాలేజీలో పని చేసినప్పుడు, ఆయన అసిస్టెంటు ప్రొఫెసరుపదవిని దాటలేకపోయారు.

మద్రాసునగరం ఈనాడు ఆధునికంగా ఎంతో పురోభివృద్ధిచెందినా, ఆనాటి అందచందాలు, ఇప్పుడు మచ్చుకైనా కన్పించవు. నలభై సంవత్సరాల క్రిందట మద్రాసు నగరంలో మోటార్లులేవు. గుఱ్ఱపుబగ్గీలు, ఆనాటి గొప్పవారి వాహనాలు. ధనికులలో నాగరీకులైనవారు ఒంటి గుఱ్ఱపు బగ్గీలను ఎక్కేవారు. వారుస్వయంగా కళ్ళెము చేతబూని ఎంతో చాకచక్యంతో బగ్గీలను తోలేవారు. సాయంకాలం మెరీనాబీచ్ చూడముచ్చటగా వుండేది. నాగరీకులు, ధనికులు అయిన స్త్రీలు, పురుషులు అందంగా అలంకరించుకొని నాజూకైన దుస్తులు ధరించి గుఱ్ఱపు సార్టులలోను, విక్టోరియాలలోను బీచ్ ఒడ్డున విలాసంగా విహరించేవారు. రోడ్డు చివరన గుఱ్ఱపుస్వారీ చేయడానికి ప్రత్యేక రస్తా వుండేది. ప్రొద్దున సాయంత్రం అనేకమంది అక్కడ గుఱ్ఱపుస్వారీ చేశారు.

గాంధి ప్రభావం

[illegible]

తంగా కొనసాగుతూండగా, ఈశతాబ్దం రెండవ దశాబ్దిలో మహాత్మాగాంధి రాజకీయ రంగంలోకి ప్రవేశించడంలో ఈ సుఖజీవనానికి భంగం కలిగింది. మహాత్మాగాంధి సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించినప్పుడు, ఒక గడువులోగా స్వాతంత్ర్యాన్ని సంపాదించవచ్చుననే విశ్వాసం ఆయన ఒక్కడికే ఉండేది. మహాత్ముని వారపత్రిక "యంగ్ ఇండియా" ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కలిగించింది. యంగ్ ఇండియా పత్రిక భారత ప్రజలకు మార్గదర్శిగా పనిచేసింది. మహాత్ముడు దృఢ విశ్వాసంతో, హృదయపూర్వకంగా రచనలు సాగించి, ప్రజలకు అందించిన సందున ఆయన వాక్కు అరాలగోపాలానికి వేదవాక్కు అయింది.

గాంధీ ఉద్యమ సందర్భంలో జైళ్లకు వెళ్ళిన లక్షలాది ప్రజలలో నేను కూడా వున్నాను. ఆ రోజులలో జైలుకు వెళ్లడానికి కొంత ధైర్య సాహసాలు అవసరమయినాయి. జైలు నివాసం అంటే బయట ప్రపంచంతో సంబంధం ఉండేదికాదు. లోపల ఏమి జరిగేదీ బయటవారికి తెలియడానికి అవకాశం వుండేదికాదు. జైళ్లలో వున్నవారిపై హింసాత్మక చర్యలు ఎన్నైనా చేసేవారు. మహాత్ముని ఆదేశానుసారం జైళ్ళకు వెళ్ళేవారిసంఖ్య పెరగడంతో జైలు జీవితంలో మార్పు వచ్చింది. జైలు వార్డర్లు, పోలీసువారికి హృదయపరివర్తనం ఏర్పడి ఖైదీలను హింసించడం మాని తమ వార్డులను జాగ్రత్తగా రక్షించుకొనేవారు. చెనుక ఆసరాలేకుండా కుటుంబాలను విడిచి జైళ్లకు వెళ్లిన బీదప్రజల పాట్లు కష్టించడానికి వీలులేదు. వారు జైళ్లలో పడే మనోబాధలకు పరిహారం అంటూ లేనేలేదు.

నాకు వ్యక్తిగతి సంబంధం వున్న ఒక సంఘటనను యిక్కడ పేర్కొంటున్నాను. అది 1932 వ సంవత్సరంలో మార్చి నెల. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు వ్యవస్థాపకుడుగా, సంపాదకుడుగావున్న ఆంగ్ల దినపత్రిక "స్వరాజ్య"లో నేను అప్పుడు అసిస్టెంటు ఎడిటరుగా వుండే వాణ్ణి. విదేశ వస్త్రాలు కొనాలనుముందు ఆరోజున పికెటింగు జోరుగా సాగులోంది. మొదట్లో ఆ ఉద్యమంలో చేరడానికి నిరాకరించాను. కాని ప్రతిరోజూ నేను ఆఫీసుకు వెళ్లి వస్తూంటే చిన్నచిన్న పిల్లలను పోలీసులు నిర్దాక్షిణ్యంగా చావ బాదడం చూస్తూ వుండేవాణ్ణి. దెబ్బలకు తట్టుకోలేక వారు క్రిందపడిపోయిన తర్వాత కూడా పోలీసులు వారిని కొట్టేవారు. ఆ దృశ్యాలను చూచి సహించలేక, ఈరురాగతాలను మాన్పడానికి పోలీసు వారిమీద తిరుగబడ్డాను. సుమారు ఒకడజను మంది పోలీసులు ఇనుప పొన్నులు గల చేమ చెత్తలతో నన్ను కొట్టసాగారు. నాచొక్కా చెనుకవైపు పూర్తిగా పీలికలైపోయి, వీపుమీద తోలు వూడి, ఎర్రటి పుండు పడి భరించలేని బాధకలిగింది. అక్కడి నుంచి పారిపోదామా అని పించింది కాని, నాలో ఆత్మ విశ్వాసం ప్రజ్వలించి, పారిపోకుండా ధైర్యంగా అక్కడే నిలబడి పోయాను. ఇంకా కొలది క్షణాలు పోలీసువారు నన్ను హింసించివుంటే నేను అక్కడే ప్రాణాలు వదలవలసి వచ్చేది. ఆ సమయంలో నాకు ఒక విషయం జ్ఞప్తికి వచ్చింది. కఠిన హృదయంగల వ్యక్తికే అయినా, ఆయన మనల్ని చితకకొడుతూవుంటే, మనం ప్రతీకారానికి తలపెట్టక, ఓర్పు వహించివుంటే, ఆయన తనంతట తాను కొట్టడం మానేసే దశ వస్తుంది. ఆరోజున యీసిద్ధాంతమే నన్ను రక్షించింది. కొన్ని రోజుల తర్వాత నన్ను కొట్టిన పోలీసు పార్టీ నాయకుడు నన్ను కలుసుకొని, ఆరోజు తానుచేసిన పనివల్ల మనశ్శాంతిలేకుండా పోయిందనీ, తన పశ్చాత్తాపాన్ని వెల్లడించారు.

ఈ సంఘటన ఆరోజులలో పెద్ద అలజడిని కలిగించింది. ఆరోజున నేను, నాతోపాటు దెబ్బలు తిన్న నాసహచరుడు శ్రీ బి. పి. రామస్వామి జనరల్ ఆస్పత్రిలో రాజనైద్యాన్ని పొందాము. నేను ఆస్పత్రిలో వుండగా ఎక్కువ రోజులు స్పృహలేకుండా వున్నాను. ఆ సమయంలో మద్రాసు నగరంలో సర్వత్రిస్తున్న లోధియన్ కమిషను సభ్యులు, యీ సంఘటనను గురించి తెలుసుకొని ఆస్పత్రికి వచ్చి మమ్మల్ను చూచి, పోలీసువారిచర్యకు తమ అసమ్మతిని లండనుకు కేబులు ద్వారా తెలియచేయడంతో, మద్రాసు వీధులలో చిన్నవారిని పోలీసులు హింసించడం మానేశారు.

పై సంఘటన సంభవించినప్పుడు నేను స్వరాజ్య అనే ఆంగ్ల దినపత్రికలో పనిచేస్తున్నాను. సహాయ నిరాకరణోద్యమానికి ఆ పత్రిక జీవంపోసింది. వ్యాపారదృష్ట్యా ఆ పత్రిక ఎన్నడూ విజయవంతం కాలేదు. సంపాదకీయ రంగంలో ఆ పత్రిక సాటిలేని మేటి స్థానాన్ని అలంకరించింది. అది వార్తాపత్రికగా గాక స్వాతంత్ర్యోద్యమంలో రాజకీయ అయుధంగా పనిచేసింది. ఆ పత్రికా కార్యాలయం దేశభక్తులకు యాత్రాస్థలమైంది. జాతీయ నాయకులలో ఒకసమయంలో, ఏదోఒక సందర్భంలో, ఆపత్రికా కార్యాలయాన్ని సందర్శించని వారు లేరు. పత్రికా నిర్వాహకులకు, సిబ్బందికి అతి సన్నిహిత సంబంధాలుండేవి. శ్రీ ప్రకాశం పంతులుగారి ఔదార్యం, పత్రికా నిర్వహణలో ఆయన జోక్యం కిట్టించుకోకుండా, సిబ్బందికి సంపూర్ణ స్వేచ్ఛయివ్వడం ముఖ్యంగా చెప్పుకోదగిన విషయాలు. ఆయన తప్పు చేసినా, ఆ పత్రిక యజమాని అని భయపడక ఆయనను ఆపత్రికలో విమర్శించే వారని శ్రీ ప్రకాశంగారే అన్నారు.

సహాయ నిరాకరణోద్యమం జోరుగా [illegible]

కాశ్మీర్ విభజనకు పాకిస్తాన్ ఒప్పుకోదు

జనవాక్యంద్వారా రాష్ట్ర భవిష్యత్తు తేలాలని నూన్ వాదం

లాహోరు, మార్చి 5: కాశ్మీర్ విభజన పాకిస్తాన్ ఎన్నడూ అంగీకరించదంటూ, పాక్ విదేశాంగమంత్రి శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ విశదం చేశారు.

బ్రిటన్‌లో నాకు ఇట్టి ప్రతిపాదన ఎక్కడా విన్పించలేదు. పాకిస్తాన్ ఇటువంటి ప్రతిపాదన వంక కన్నెత్తి గూడా చూడదు. కాశ్మీర్‌లో జనవాక్యాన్ని మనం కోరుతున్నాం. అది జరిగేదాకా నిద్రపోము" అన్నారు.

శ్రీనూన్ నిన్న ఇక్కడికి వచ్చారు. ఆనందర్భంలో పత్రికా విలేఖరులతో గోష్ఠి నెరపుతూ, ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే, పాకిస్తాన్ ప్రయత్నిస్తున్న దనీ, అంతకుమించి తాను చెప్పగల్గింది ఏమీ లేదని, భారతదేశం ఏ మనుకుంటున్నదో తనకు తెలియదని శ్రీ నూన్ అన్నారు.

జారింగ్ దౌత్యం

శ్రీజారింగ్ దౌత్యాన్నిగూర్చిప్రశ్నలకు సమాధానం ఇస్తూ, ఆయన చెప్పిన మాటలు ఇల్లా వున్నాయి. "పాకిస్తాన్ ఈ దౌత్యంలో శ్రీ జారింగుకు అన్ని విధాలా సహాయం చేస్తుంది. శ్రీ జారింగ్‌తో మనం అన్ని విషయాలు మాట్లాడుతాము. సమితి తీర్మానాలను అనుసరించి ఈ సమస్య పరిష్కారం అయ్యేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తాము. మన వైఖరిలో మాత్రం మార్పు ఏమీ వుండదు. కాశ్మీర్ తిగాదా అంటూ ఒకటి ఏర్పడింది. అక్కడ సైన్యాలు వున్నాయి. ఆ సైన్యాలనుతీసి, దాన్ని నిస్సైన్య ప్రాంతంగా వెయ్యాలి. అప్పుడు జనవాక్య నిర్ధారణపని రంగంలో ప్రవేశపెట్టాలి. ఆయనచెత జనవాక్యాన్ని జరిపించాలి. ఇక్కడే సమితి సేనల ప్రసక్తి వస్తుంది. ఈ విషయం శ్రీ జారింగుతో మాట్లాడతాము. భారతదేశం ప్రస్తుతం జనవాక్యానికి ఆమోదించడంలేదు; సమితి సైన్యానికి ఆమోదించడంలేదు. కాని ప్రపంచం అభిప్రాయాన్ని, ఒత్తిడిని భరించలేక, ఎప్పుడో ఒకప్పుడు, ఈ రెండు సూచనలకు భారతదేశం ఆమోదిస్తుంది.

ఇక సమితి తేల్చేది ఒక్క కాశ్మీర్ సమస్య

సమితిలో ఇప్పుడు సేనే ఈజిప్టు, ఇజ్రేల్ సమస్యలు తేలిపోతాయి. అప్పుడు కాశ్మీర్, హంగరీ సమస్యలు మిగులుతాయి. హంగరీ సమస్య తేలడం అంటే, రష్యాతో యుద్ధం చెయ్యాలి. కాబట్టి అది తేలదు. మిగిలింది కాశ్మీర్ సమస్య. అందువల్ల సమితి ఈ సమస్య విధిగా తేల్చవలసి వుంటుంది.

ప్రశ్న: ఈ తిగాదా పరిష్కారానికి శ్రీ జారింగ్ దౌత్యం దోహదం ఇస్తుందంటారా?

శ్రీ నూన్: తప్పకుండా ను. ఈ దౌత్యం ఫలిస్తుందనే నేను భావిస్తున్నాను.

ప్రశ్న: ఒకవేళ ఇది విఫలమైతే, అప్పుడు పాకిస్తాన్ ఏమి చేస్తుంది?

శ్రీ నూన్: అది జరిగేదాకా ఆగి చూట్టం మంచిది.

మనిలాసంధి సభలో కాశ్మీర్ ప్రసక్తి

ఆలనంతరంవిలేఖరులు శ్రీ నూన్‌ను, కాశ్మీర్ విషయంలో సమితి సర్వసభ్య సమావేశందాకా పోతే ఏమవుతుందని ప్రశ్నించారు. అక్కడ మనకు బలం లేదుటగదా అన్నారు. శ్రీ నూన్ ఈలా సమాధానం ఇచ్చారు: "ఆసంగతి ఎవరు చెప్పగలరు. సభ్య రాజ్యాలన్ని సమితి ధర్మప్రణాళికను అనుసరిస్తాయనే మన భావం. అంతర్జాతీయ ఒప్పందాలకు అనుగుణంగా ఈ సమస్య పరిష్కారం కావడం అందరికీ ఇష్టమే అవుతుంది.

ప్రశ్న: మనిలాసంధి రాజ్యాల సభ కాశ్మీర్ సమస్యను ఎత్తుతారా?

శ్రీ నూన్: నేను ఇప్పుడు ఏమీ చెప్పలేను. అసలు ఈ సమస్య సమితి బాగా చర్చించింది. అంతకంటే ఇక్కడ చెయ్యగల్గింది ఏమి వుంటుంది!

ప్రశ్న: భారతదేశానికి మనిలాసంధి రాజ్యాలు ఆయుధాలు అమ్మడం తెలదని, ఆ అమ్మకాన్ని నిషేధించాలని మీరు సూచిస్తారా? (బ్రిటన్, అమెరికాలుగూడా ఈసంధిలో వున్నాయి.)

శ్రీ నూన్: అది ఏమి ప్రశ్న. ఏమి జరుగుతుందో నేను చెప్పలేను.

భారతదేశం పాకిస్తాన్‌మీద దాడి చేస్తే మనిలాసంధి రాజ్యాలు, బాగ్దాద్ రాజ్యాలు, మనకు అండగా వస్తాయా అని విలేఖరులు ప్రశ్నించగా భారతదేశంలో ఈ విషయమే కొంత ఆలోచన బయలుదేరింది. అదే చాలు" అని శ్రీ నూన్ సమాధానం ఇచ్చారు.

భారతదేశం కామన్వెల్తును వదలదు

ప్రశ్న: భారతదేశం కామన్‌వెల్తును వదులుతుందా?

శ్రీ నూన్: వదలదనే నా అభిప్రాయం. కాని ఈలోపల బ్రిటన్‌ను లొంగదియ్యడానికి ఇటువంటి వదంతులను మాత్రం పుట్టిస్తూవుంటారు.

ప్రశ్న: భారతదేశం కామన్‌వెల్తులోంచి పోతుందని భయపడి, బ్రిటన్, కాశ్మీర్ విషయంలో తన వైఖరిని మార్చుకుంటుందేమో?

శ్రీ నూన్: నేను లండన్‌లో వుండగా నాకు ఇటువంటి భావం వారికి వున్నట్లు ఎక్కడా అనిపించలేదు. బ్రిటన్ అన్నీ ఆలోచించి, తన ఈ విధానాన్ని నిర్ణయించుకుంది.

రష్యా వీటోపై వ్యాఖ్య

భద్రతామండలిలో రష్యా వీటోను గురించి మాట్లాడుతూ శ్రీ నూన్ ఈలా అన్నారు: పాకిస్తాన్ భారతదేశాల మధ్య ఉద్రేకాలను, తిగాదాలను రెచ్చగొట్టాలనే, రష్యా భద్రతా సంఘంలో వీటోను ప్రయోగించింది. కాశ్మీర్ సమస్య పరిష్కారం కావడం రష్యాకు ఇష్టం లేదు. అది పరిష్కారం అయితే రష్యా ఆటలు సాగవు. ఆదీకాక కాశ్మీర్‌లో సమితి సేనలు ప్రవేశించడం రష్యాకు ఇష్టం లేదు. ఇందుకు ఇక్కడ అంగీకరిస్తే హంగరీలో గూడా ఆ సేనలను అంగీకరించాలి. అందుచేత గూడా వారు ఈ వీటోను ప్రయోగించారు.

ఈ వీటోను ప్రయోగించడం రష్యాకు నిజంగా ఇష్టం లేదు. ఇందువల్ల ప్రపంచానికి అమెరికాకు, భారతదేశం అసలు సంగతి ఏమిటో తెలిసిపోయింది. భారతదేశంరష్యా ముఠాలో రాజ్యం. వారి వీటో తప్ప సమితిలో ఆ దేశానికి ఇంకోరక్షణలేదు. ఇది అందరికీ తెలిసిపోతుంది. ఇంకో సంగతి గూడా ఇందులో వుంది. ప్రపంచంలో స్వయం నిర్ణయాధికారాన్ని రష్యా తిరస్కరిస్తున్నదని ముస్లిం ప్రజలందరకు ఈ ఈ వీటోవల్ల తెలుస్తుంది. అట్లా గా తెలిసింది.

బ్రిటిష్ విమానం కూలి 17 మంది మరణం

అలింగ్టన్, (ఇంగ్లండ్) మార్చి 6: బ్రిటిష్ సైనికుల దళానికి చెందిన సైనిక వాహక విమానం పెద్దదికూలి మూల్టా నుంచివస్తూ ఇక్కడి విమానాశ్రయం వద్ద కూలిపోయింది. విమానంలో ప్రయాణం చేస్తున్న 20 మందిలో 17 మంది మరణించారు, ముగ్గురు గాయపడ్డారూ.

సమ్మె భగ్నంచెయ్యడానికి ఖైదీలచే పని

జొహాన్స్‌బర్గ్, మార్చి 6: ఎలిజబెత్ రేవులో ఆఫ్రికన్ రేవు కార్మికులు సమ్మెచేస్తున్నందువల్ల, ప్రభుత్వం ఖైదీలను రేవుకు పంపి పని చేయిస్తున్నందుకు ప్రభుత్వాన్ని ఖండిస్తూ, దక్షిణాఫ్రికాకు చెందిన అన్ని జాతులవారి కార్మిక సంఘాలు తీర్మానాలు చేశాయి.

కృష్ణపై మైసూరు తలపెట్టిన ప్రాజెక్టు

ఆంధ్ర అవసరాలు గమనించాలని సూచన

హైదరాబాదు, మార్చి 6: గుల్బర్గా ప్రాంతంలో కృష్ణానదిపై మైసూరు ప్రభుత్వం 65 వేల ఎకరాలు సాగుచేసే ఒక ప్రాజెక్టు నిర్మించడానికి పరిశోధన నిమిత్తం రు. 10 లక్షలు కేటాయించారన్న వార్తపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మైసూరు ప్రభుత్వం, కృష్ణానదిపై ఏ ప్రాజెక్టు తలపెట్టినా ఆంధ్రప్రాంతి అవసరాలను గమనించాలని వ్రాసినట్లు తెలుస్తోంది.

గద్వాల, మహబూబ్‌నగరం ప్రాంతంలో 185 వేల ఎకరాలు సాగు చేయడానికి వీలున్నదని ఈ ప్రాంతాల అవసరాలను మైసూరు ప్రభుత్వం పరిశోధనాలలో నిర్లక్ష్యం చేయరాదని వ్రాసినట్లు తెలుస్తోంది.

యాంత్రికహృదయం

రష్యా శాస్త్రజ్ఞుల సృష్టి

మాస్కో, మార్చి 6: రష్యాలో ఒక లేబొరేటరీ శాస్త్రజ్ఞులు యంత్ర హృదయాన్ని సృష్టించడంలో కృతకృత్యులైనట్లు టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

మనుష్య హృదయం స్థానేదీన్ని ఉపయోగించి, శాస్త్రచికిత్స అవ్యి చెయ్యవచ్చునని, కొంతిసేపువరకు ఇది మామూలు హృదయంచేసిన పనిచేసుందని, ఒకసారి దీన్ని ఉంచవలసిన స్థానంలో వుంచితే. శరీరంలోంచి వచ్చే శక్తుల ద్వారా సే పనిచేస్తూ వుంటుందని గూడా ఈ వార్తాసంస్థ తెలియజేస్తోంది.

ఇటువంటివి ఈ లేబొరేటరీలో మూడు హృదయాలు తయారుచేశారు. ఇందులో ఒకదాన్ని సైనాకు పంపుతున్నారు.

ఐద్దరు ఆంధ్రులకు "కెండెల్" పతకం

బొంబాయి, మార్చి 4: 1956

27 లోక్‌సభ, 14 శాసనసభ నియోజకవర్గాల్లో నేడు పోలింగు

హైదరాబాదు, మార్చి 6: నేడు-మార్చి 7 వ తేదీ—ఆంధ్రప్రదేశ్‌లో 27 లోక్‌సభ నియోజక వర్గాలలో పోలింగు జరుగుతుంది. ఈ నియోజక వర్గాలలో తెలంగాణా ప్రాంతంలోని 8 నియోజకవర్గాలకు చెందిన 17 స్థానాలకు కూడా ఎన్నిక జరుగుతుంది.

వీటితో కడప లోక్‌సభ నియోజక వర్గంలో పోలింగు సమాప్తం అవుతుంది.

మార్చి 4 వ నరసాపురం, బందరు, మహబూబాబాదు లోక్‌సభ నియోజక వర్గాలలో పోలింగు సమాప్తం" అయినది.

తెలంగాణాలో ఈరోజున పోలింగు జరిగే 14 శాసనసభ నియోజకవర్గాలలో మూడు ద్విసభ్యనియోజకవర్గాలు. అవి: కామారెడ్డి (నిజామాబాదు), ఇల్లెందు (ఖమ్మం), జనగామ (వరంగల్లు).

ఈ 14 నియోజకవర్గాలలో మొత్తం 9,35,000 మంది ఓటర్లు ఉన్నారు.

ఈ రోజున పోలింగు జరిగే నియోజక వర్గాలు:

కొత్తకోట – సోంపేట, నగరి కటకం.

పార్వతీపురం – వణుకూరు, షేక్ మహమ్మద్ పురం.

గోలుగొండ – పరవస్త, శృంగవరపు కోట, కొండకర్ల.

విశాఖపట్టణం-విజయనగరం.

కాకినాడ (2) – రామచంద్రపురం, కాకినాడ.

ఏలూరు-పోలవరం, దెందులూరు.

గుడివాడ-ఉండి, కైకలూరు, గన్నవరం.

విజయవాడ-నందిగామ.

తెనాలి-దుగ్గిరాల

గుంటూరు-ఫిరంగిపురం.

ఒంగోలు-మార్టూరు, ఒంగోలు.

నెల్లూరు (2)-కందుకూరు, బుచ్చిరెడ్డి పాలెం, సర్వేపల్లి.

చిత్తూరు (2)-కార్వేటినగరి, పలమనేరు.

రాజంపేట-పీలేరు, రాయచోటి.

కడప-పులివెందల.

అనంతపురం-పుట్లూరు

హిందూపురం-గోరంట్ల,

అదవాని-ఎమ్మిగనూరు.

కర్నూలు-కర్నూలు.

తెలంగాణ ప్రాంతం:

మహబూబ్‌నగర్ (2)-కొల్లాపూరు, ఆత్మకూరు, పరిగి, గద్వాల మెదక్-పరకాల, సిద్దిపేట. నిజామాబాదు-కామారెడ్డి (2)-ఆదిలాబాదు-ముధోల్ ఖమ్మం-ఇల్లెందు (2)-నల్లగొండ (2)-మిరియాలగూడ, కరీంనగర్ (2)-మంథన, పెద్దపల్లి, ఇందుర్తి, వరంగల్లు-జనగామ (2)

పాతపట్నంలో కాంగ్రెసుకు 30 వేలు

మరికొన్ని నియోజకవర్గాల్లో పోలింగు వివరాలు

సాలూరు, మార్చి 5: పార్వతీపురం లోక్‌సభ నియోజకవర్గంలోని పాతపట్నంలో పోలయిన 36 వేల వోటులో దాదాపు 30 వేలు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గిరికి లభిస్తాయని భావిస్తున్నారు. పొట్టి, పార్వతీపురం, శాసనసభా నియోజకవర్గాలలో పోలయిన వోట్లలో సగానికిపైగా కాంగ్రెసుకే వచ్చాయి.

హిందూపురం

పోలింగు ద్వితీయఘట్టం నిన్న ప్రశాంతంగా ముగిసింది. గ్రామాలలో పోలింగు చాలా మందకొడిగా వున్నది. హిందూపురం పట్టణంలోనే నూరింట 30 వంతులు మించి వోట్లు పడలేదు. కాంగ్రెసు-ప్రజాసోషలిస్టుపార్టీ తీవ్రంగానే జరిగింది. శ్రీ కట్లూరు సుబ్బారావు ప్రభృతులు నియోజకవర్గమంతా పర్యటించి వోటర్ల నుత్సాహపరచారు.

బాపట్ల

నూరింట 50 వంతులవరకు వోట్లు పోలైనాయి. కాంగ్రెసు విజయం తథ్యమని భావిస్తున్నారు. అప్పికట్లలో నూరింట 70 వంతులు, కాంగ్రెసుకు, కర్రుపాలెంలో నెరి సగం వోట్లు వచ్చాయని తెలిసింది.

తెనాలి

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యన్. జి. రంగాకు అత్యధిక సంఖ్యాక వోట్లు లభించాయి. గోవాడ, అమృతలూరు, గ్రామాలనుంచి వోటర్లు దళాలుగా అత్యుత్సాహంతో వస్తున్నారు.

చిత్తూరు

కుప్పం ప్రాంతంలో నిన్న పోలింగు ప్రశాంతంగా సాగింది. దాదాపు 12 వేల వోట్లు పోలైనాయి.

బందరు

కూచనపూడి నియోజకవర్గంలోను, బందరు పట్టణంలోను కాంగ్రెసు వోట్లు చాలా వరకు చీలిపోయినా, మొత్తంమీద చూస్తే కొద్ది మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థి విజయం తప్పదని భావిస్తున్నారు. కులతత్వాలుకూడా ఈ నియోజక వర్గంలో పనిచేశాయని మా చెరుకుపల్లి విలేఖరి వ్రాస్తున్నారు.

సర్వాపురం

సర్వాపురం లోక్‌సభ నియోజకవర్గంలోని అతిథి-తణుకు శాసనసభా నియోజక వర్గాలలో పోలింగు ఉదయం మందకొడిగా వున్న ప్పటికి మధ్యాహ్నం నుంచి చాలా చురుకుగా జరిగింది. తణుకు నియోజకవర్గంలోని పత్తిపాడులో నూటికి 85 వంతులు, అలంపురంలో నూటికి 80 వంతులు, రావర్ల, జగన్నాథపురంలో నూటికి 50 వంతులు, మాధవరంలో నూటికి 85 వంతులు ఓట్లు పోలుఅయినట్లు తెలుస్తున్నది.

అతిథి నియోజకవర్గంలో శేలంగిలో కాంగ్రెసు-కమ్యూనిస్టు స్వతంత్ర అభ్యర్థికి సమానంగా ఓట్లు పడవచ్చునని, అతిథి పట్టణంలో కాంగ్రెసుకు సుమారు 500 ఓట్లు మెజారిటీ వుంటుందని అంచనా. మొత్తిమీద అతిథి నియోజకవర్గంలో సుమారు 8 లేక 4 వేల ఓట్లు మెజారిటీ కమ్యూనిస్టుకి యుంటుందని అంచనా. తణుకు నియోజకవర్గంలో కాంగ్రెసుకి సుమారు 12,000 ఓట్లకు పైగా మెజారిటీ లభించగలదని అంచనా వేశారు. ఏమైనప్పటికి కాంగ్రెసు అభ్యర్థి గెలవటానికి అవకాశం వుందని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి మా విలేఖరితో అన్నారు.

పార్వతీపురం నియోజకవర్గం

సైకిళ్ళపై కాంగ్రెసుప్రచారం

శ్రీకాకుళం, మార్చి 4: శాసన సభ్యుడు శ్రీ ఎల్. ఎల్. దాసు నాయకత్వాన 20 మంది కాంగ్రెసు కార్యకర్తలు గత నెల 25 వ తేదీనుంచీ 28 వ తేదీ వరకూ పాతపట్నం తాలూకాలోని సుమారు 800 గ్రామాలకు సైకిళ్ళమీద వెళ్లి కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు వి. వి. గిరి, సత్యనారాయణల విజయానికి తోడ్పడవలసిందిని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గోలుగొండ వోటర్లకు వి. వి. రమణ విజ్ఞప్తి

తెనాలి, మార్చి 5: గోలుగొండ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ మిక్కిలి నూర్య నారాయణమూర్తి, శ్రీ కిరన్నపడాల్, లకుపక్కువగా వోట్లు పడుతున్నట్లు వస్తున్న వార్తలపట్ల సంతోషం నలిబుచ్చుతూ ఆనియోజకవర్గంలోని మిగతా ప్రాంతాలలోటర్లుకూడా కాంగ్రెసుకే వోటు చేసి ఘనవిజయం చేకూర్చాలని శ్రీ వి. వి. రమణ విజ్ఞప్తి చేస్తున్నారు.

కొండూరు దాసులూరు, కొణతెనాతిక్కరాగు, రామిరెడ్డిపల్లి గ్రామాలలో శ్రీయుతులు ఎం. రామయ్య, ఆర్. బుచ్చిరాము కేపయ్య, శేషి, ఎం. శేషయ్య, కె. ఉమా మహేశ్వరరావు ప్రచారం చేశారు. (స్వ. వి.)

బెంగాలులో ఓట్ల పెట్టెలకు భద్రత

జాగ్రత్త చర్య తీసుకోవాలని ఎన్నికల కమీషన్ ఆదేశం

కలకత్తా, మార్చి 5: వోట్ల పెట్టెల భద్రతి విషయమై అవసరంగా కొన్ని జాగ్రత్త ఏర్పాట్లు చేయవలసిందిగా పశ్చిమ బెంగాలు ప్రభుత్వాన్ని ఎన్నికల కమిషన్ కోరిందని తెలిసింది.

వోట్ల పెట్టెలలో కొన్ని లోపాలున్నవని పశ్చిమ బెంగాలు కమ్యూనిస్టు పార్టీ ఆరోపణ చేసినందున ఎన్నికల కమిషన్ పైవి వివరించినట్లు ఆదేశించడం జరిగింది.

వోట్ల పెట్టెలకు సీలువేసే సందర్భంలో ఇప్పటున్న ఏర్పాట్లతోపాటు మూతలపై "సున్నులున్న కాగితాలను" అంటిస్తారని ఎన్నికల నిర్వహణ శాఖ ప్రధానోద్యోగి శ్రీ ఎమ్. ఎమ్. బాసూ చెప్పారు.

కమ్యూనిస్టుల ఫిర్యాదు

అంతకు ముందు ఇవాళనే ఎన్నికల నిర్వహణశాఖ ప్రధాన ఉద్యోగికి పశ్చిమ బెంగాలు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జ్యోతిబాసు పంపిన తంతిలో ఇట్లా ఉన్నది. "ఇప్పటికు సప్లయి చేసిన వోట్ల పెట్టెలకంటే మంచి పెట్టెలను సప్లయి చేసేవరకూ రాష్ట్రంలో పోలింగును వాయిదా వెయ్యాలి. సీళ్లను పగలగొట్టకుండానే పశ్చిమ బెంగాలు రాష్ట్రంలో వినియోగిస్తున్న వోట్ల పెట్టెలను తెరవచ్చునని ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ప్రధాన మేజిస్ట్రేటా కొందరు అభ్యర్థుల సమక్షంలో జరిగిన ప్రదర్శనలో విశదమైంది. ఈ కారణం గా విపరీత పరిస్థితి ఏర్పడింది. కనుక ఇప్పటికే పోలింగు జరిగిన ప్రాంతాలలో మళ్ళీ పోలింగు జరిపిస్తే బాగుంటుంది."

ఆటువంటి ప్రమాదం లేదు

ఈ సందర్భంలో రాష్ట్ర ప్రధాన మేజిస్ట్రేట్ శ్రీ ఎమ్. ముఖర్జీ పత్రికా విలేఖరులతో ఇట్లా చెప్పారు: "వోట్ల పెట్టెల బయటిసీళ్లను పాడుచేయకుండా వోట్ల పెట్టెలను తెరిచే అవకాశం లేదు. కొంతమంది అభ్యర్థులు నిన్న నా వద్దకు వచ్చి లోపలి సీలును పగులగొట్టకుండానే వోట్ల పెట్టెలను తెరవవచ్చునని విశదం చేశారు. అయితే బయటిసీళ్లను పాడుచేయకుండా వోట్ల పెట్టెలను తెరిచే అవకాశం లేదు. పోలింగు అయిపోయిన తరువాత ఎన్నికల నిర్వహణ ఉద్యోగి మొహరూ, అభ్యర్థుల మొహరుతో వోట్లపెట్టెలను సీలు చేయడమంటూ జరిగిన తరువాత లోపలిసీలును గాని బయటి సీలును గాని పాడుచేయకుండా వోట్ల పెట్టెలను తెరవడం సాధ్యంకాదు."

ఈ విషయమై ప్రశ్నించగా పశ్చిమ బెంగాలు రాష్ట్ర ఎన్నికల నిర్వహణ శాఖ ప్రధానోద్యోగి శ్రీ ఎమ్. బాసు ఇట్లా చెప్పారు: "ఈ వ్యవహారాన్ని ఎన్నికల కమిషన్ పరిశీలనకు పంపించారు. వోట్ల పెట్టెలను అక్రమంగా తెరవడం సందర్భాలేమైనా ఉంటే నింటనే తెలియచేయవలసిందిగా రాష్ట్రంలోని ఎన్నికల నిర్వహణ ఉద్యోగులందర్నీ కోరాను. ఒక ప్రాంతంలోని వోట్ల పెట్టెలను ప్రమాదవశాత్తుగానీ, ఉద్దేశపూర్వకంగాగాని పాడువేసినట్టు, వాటిని తెరిచినప్పుడు తెలిస్తే వట్టం ప్రకారం ఆప్రాంతంలో మళ్లీ ఎన్నిక జరిపించవలసి ఉన్నది. లోపలి సీళ్లనూ, బయట సీళ్లనూ పాడుచేయకుండా వోట్ల పెట్టెలను గల్లంగు చేయడం సాధ్యంకాదనే నా అభిప్రాయం."

తండ్రికొడుకులపోటీ

మైసూరు, 5: బేలూరు నియోజకవర్గంలో శాసన సభకు తండ్రికొడుకులు పోటీ చేయడానికి అభ్యర్థి పత్రాలు దాఖలు చేశారు. కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ఎమ్. చోరణ్ గౌడ్‌తో పోటీకి ఆయన కుమారుడు శ్రీ ఎమ్. బి. లింగప్ప అభ్యర్థి పత్రందాఖలు చేశారు.

కులందారు పంచాయతీ చేసిన మీదట కుమారుడు తన అభ్యర్థిత్వం ఉపసంహరించుకున్నాడు.

తండ్రి ఇప్పుడు ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థిత్వాన్నీ, స్వతంత్ర అభ్యర్థితోను పోటీ చేస్తున్నారు. (స్వ. వి.)

అస్సాం మంత్రి మండలి రాజీనామా

కొత్తమంత్రివర్గం వచ్చేదాకా ఉంటుంది

షిల్లాంగ్, మార్చి 5: అస్సాం మంత్రిమండలి రాజీనామాను గవర్నరుకు ముఖ్యమంత్రి శ్రీ బిష్ణురాయ్ మేధి సమర్పించారు. అయితే కొత్త మంత్రివర్గం అధికారంలోకివచ్చేదాకా ఇప్పటి మంత్రిమండలే అధికారంలో ఉంటుంది.

నేటిరాత్రి అస్సాం రాష్ట్రప్రభుత్వము చేసిన ప్రకటనలో ఇట్లాఉన్నది. "1957 మార్చి 3 వ తేదీ అర్ధరాత్రితో రాష్ట్ర శాసనసభ అధికారంలో ఉండవలసిన అయిదు సంవత్సరాలూ పూర్తి అయినవని కనుక శాసనసభ రద్దయింది. కనుక రాజ్యాంగంలోని 272 వ విభాగ ప్రకారం లేదు మంత్రిమండలి రాజీనామాను రాష్ట్ర గవర్నరుగారు ముఖ్యమంత్రి శ్రీ బిష్ణురాయ్ మేధీ ఈనెల 4 వ తేదీన అంగీకరించారు. ప్రజాస్వామిక సంప్రదాయాలకు అనుగుణంగా ఇది జరిగింది. అయితే ఎన్నికలన్నీ పూర్తిఅయి కొత్త మంత్రివర్గం అధికారంలోకి వచ్చేదాకా అధికారంలో ఉండవలసిందిగా ఇప్పటి మంత్రిమండలిని గవర్నరు కోరారు."

వరంగల్లు జిల్లాలో కాంగ్రెసు ప్రచారం

మంత్రి తిమ్మారెడ్డి పర్యటన

మంగళ్లు, మార్చి 6: కాంగ్రెసు ఎన్నికల ప్రచారసందర్భంలో ఈ జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డికి ధర్మసాగరం, మరికొంత గ్రామాలప్రజలు అఖండమైన స్వాగతం ఇచ్చారు. శ్రీ తిమ్మారెడ్డితో కూడా కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ టి. హయగ్రీవాచారి ఉన్నారు. ఆ గ్రామాలప్రజలు కాంగ్రెసు నాయకులకు స్వాగతం ఇచ్చి ఊరేగింపుతో తీసుకొనివెళ్ళి వారి ప్రసంగాలు విన్నారు.

క్రిందటి ఎన్నికలలో ధర్మసాగరం నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి సర్దార్ జమలాపురం కేశవరావును కమ్యూనిస్టు అభ్యర్థి ఓడించారు. లోగడ ఈ నియోజకవర్గంలో కాంగ్రెసువేరు చెప్పడానికి కూడా భయపడేవారు. అట్టిదే ఇప్పుడు కాంగ్రెసుపట్ల ప్రజలు ఇంత అభిమానంచూపడం చాల ఆశ్చర్యంగా ఉన్నది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హయగ్రీవాచారి జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు కావడంచేత కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీలు ఈ నియోజకవర్గంలో తీవ్రంగా ప్రచారం సాగిస్తున్నవి.

గ్రామస్థుల స్వాగతానికి కృతజ్ఞత వెలిబుచ్చుతూ, దేశగౌరవం కాపాడితిమ సర్వస్వము ధారపోసి కృషి చేయవలసినదని శ్రీ తిమ్మారెడ్డి ప్రజలను ఉద్బోధించారు.

దేశానికి ఈ నాడు ఉన్న గౌరవ ప్రతిష్టలు గాంధీజీ, పండితినెహ్రూల నాయకత్వంక్రింద లభించినవని చెప్పుతూ, ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించి పండితినెహ్రూ నాయకత్వాన్ని బలపరచమని ఆయన విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

ప్రభుత్వం డబ్బు దుబారా చేస్తోంది

వి. వి. జి. రాజు విమర్శ

శ్రీకాకుళం, మార్చి 2: "మహాత్ముడ్ని నాయకత్వాన అనేకమంది చేసిన త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించింది. అయితే స్వాతంత్ర్యం వచ్చింతరువాత కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడి దేశానికి అప్పులు పెంచటంతప్ప చేసిన మంచి అంటూ ఏమీలేదు." అని సోషలిస్టు నాయకుడు శ్రీ పి. వి. జి. రాజు, ఈనియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ కె. నారాయణప్ప నాయుడు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఇక్కడ ఒక బహిరంగసభలో అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వాలు అనవసరంగా పెద్దమొత్తాలను సైన్యంకోసం, పోలీసుశాఖకోసం వ్యయపరుస్తున్నాయనీ, పంచవర్షప్రణాళికల నిర్వహణలో ఎంతోదూబరా జరుగుతోందనీ, దేశంలో ఏవర్గానికి చెందినవారికీ ఈ 10 సంవత్సరాలలో లాభం కలగలేదనీ శ్రీ రాజు విమర్శించారు.

కామరాజ్ నియోజకవర్గంలో 144 వ సెక్షన్

మద్రాసు, మార్చి 5: ఇవాళ్ళనుంచి నాలుగురోజులు సభలు ఊరేగింపులను నిషేధిస్తూ 144 వ సెక్షన్ ఉత్తరువులకు మద్రాసు తాలూకాసబ్ మేజిస్ట్రేట్ జారీ చేశారు.

మద్రాసు మరరాసు రాష్ట్ర శాసన సభ నియోజక వర్గంలో ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ పోటీ చేశారు.

ఓటర్లకు చిరుతపులి అటకాయింపు

కార్వార్, మార్చి 5: అంకోలా నియోజకవర్గంలోని కాజ్‌గల్ పోలింగు కేంద్రానికి కిందటి వారంలో వోట్లు వేయడానికి వస్తున్న వారిలో పగం మంది చిరుతపులి ఒకటే అటకాయించిందని వార్తలు వచ్చినవి.

గాజ్‌గల్ పోలింగు కేంద్రం చిట్టడవిలో ఉన్నది. మొత్తం 105 మంది వోట్లు వేయడానికి రావలసి ఉండగా 46 గురు మాత్రమే వచ్చారు.

నిన్నటి వాళ్ళు వోట్లు వేయడానికి వెళ్తూండగా దారిలో చిరుతపులి ఘీంకారం వినిపించి ఎటు వారటు చెల్లాచెదరైనారు.

ఇంకొక తరుణం అదే నియోజకవర్గంలోని కొత్తేభాగి పోలింగు కేంద్రానికి మొత్తం 12 మంది వోటర్లుమాత్రమే రావలసి ఉండగా 13 గురు వచ్చారు.

ఒరిస్సా శాసనసభకు రాజదంపతుల ఎన్నిక

కటక్, మార్చి 5: ఒరిస్సా శాసన సభకు ఢెంకానాలరాణి కాసుంభ్యమహిత్ నియోజక వర్గంనుంచి ఎన్నికైనారు. వీరికి చాలా పెద్ద మెజారిటీ లభించింది. ఢెంకానాల రాజా ఇంతకు ముందు మరో నియోజకవర్గంనుంచి ఎన్నికైనారు.

కృష్ణ రోడ్డు వంతెనపై 58 జనవరిలో ప్రయాణాలు

రుసుంలేని నిర్మాణం పూర్తిచేస్తామని ప్రభుత్వోద్యోగి వెల్లడి

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6: "విజయవాడవద్ద కృష్ణానదికి కడ్డున్న వంతెనపై మోటారుకార్ల రాకపోకల సౌకర్యం 1958 జనవరి మొదటితేదీనుంచీ ప్రారంభమయ్యేట్టు చెయ్యాలని నిర్ణయించాం. వచ్చే జూన్‌నాటికి 'కృష్ణా బరాజ్' తలుపులు ఏర్పాటవుతవి. జూలైనాటికి అవి పని చేయటం ప్రారంభిస్తవి." అని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఆయన ఇంకా ఇట్లా వివరించారు: "కృష్ణా బరాజ్‌కు కావలసిన తలుపులు సీతానగరం పబ్లిక్ వర్క్సు శాఖ కార్ఖానాలో తయారవుతవి. ఆ కార్ఖానా నిర్మాణం సందర్భంలో భవనానికి రు 8 లక్షలూ, 105 యంత్రాలకి రు 15 లక్షలూ ఖర్చయినవి. చిన్న చిన్న నూతులు మొదలుకొని పెద్దపెద్ద తలుపులదాకా రకరకాల యంత్రాలను తయారుచేసే స్వయం పోషకమైన కార్ఖానాగా రూపొందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం సంకల్పించింది. కృష్ణాబరాజ్‌కి 70 గేట్లు కావాలి. 25 గేట్లను తయారు చేయడానికి అవసరమైన సామానంతా సిద్ధంగా ఉన్నది. మొదట అనుకున్న ప్రకారం వచ్చే జనవరి నాటికి వంతెన నిర్మాణం పూర్తి కావడానికి అవసరమైన సన్నాహాలన్నీ జరుగుతున్నవి.

పంచాయతీ ఉద్యోగుల మహాసభ

వేరంగి, మార్చి 6: తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ సుమస్తాలసంఘ మహాసభ మార్చి 17 వ తేదీ ఆదివారం కాకినాడలో టౌన్‌హాలులో జరుగుతుంది. పంచాయతీ పత్రిక గౌరవసంపాదకులు శ్రీ అయ్యగారి సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు.

జిల్లాలోని పంచాయతీ ఉద్యోగులు అందరు మహాసభలోపాల్గొని సంఘ పునర్నిర్మాణానికి తోడ్పడాలని ఆహ్వానసంఘం తరపున శ్రీ కె. రామచంద్రరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డుకోసం దాడితోట గ్రామస్థుల విజ్ఞప్తి

తాడేపల్లి, మార్చి 4: అనంతపురం జిల్లా తాడిపత్రితాలూకా దాడితోట గ్రామప్రజలు ప్రస్తుతం ఉన్న పార్నపల్లెరోడ్డు కలుపుతూ పార్నపల్లె గ్రామంనుంచి దాడితోట మీదుగా చిత్రావతి నదిదాటడానికి చప్పిడిని కల్పించి, పెద్దకోట్ల-తాడిమరి రోడ్డు కలుపుటకు దాడితోట నుంచి చిల్లకొండాయపల్లె దగ్గర ఉన్న గూగూడు పెద్దకోట్ల రోడ్డు కలుపుకూ ఒక రోడ్డు వేయమని అభ్యర్థిస్తూ సైవేస్ ఫీఫ్ ఇంజనీరుకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఇట్టి సౌకర్యములేక దాడితోట పరిసరంలో ఉన్న మరి 5, 6 గ్రామాల ప్రజలు చాల ఇబ్బందికి లోనవుతున్నారని వారు నివేదించారు. ఈ రోడ్డు నిర్మించితే 2, 3 తాలూకాలకు ప్రయాణసౌకర్యాలు కలుగగలవు.

చీరాలలో కలరా నిరోధం

చీరాల, మార్చి 5: ఈ చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో కలరా వ్యాపించి ఉన్నది. పట్టణంలో కలరా వ్యాపించకుండా నిరోధించడానికి పురపాలక సంఘ ఆరోగ్యశాఖ అధికారులు తగు చర్యలు జరుపుతున్నారు. ఇంతవరకు పట్టణంలో దాదాపు రెండు వందల మందికి కలరా ఇంజక్షన్లు ఇచ్చారు. (స్వ. వి.)

వంశధార ప్రాజెక్టు స్థలంపై మళ్లీ విభేదాలు

పని మరో ఏడాది ఆలస్యం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 6: వంశధార ప్రాజెక్టుస్థల నిర్ణయం విషయమై మళ్లీ ఇంజనీర్లలో అభిప్రాయభేదాలు వచ్చినవనీ, పని మరో ఏడాదిపాటు వాయిదా పడేట్టుందనీ అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పుడు లభిస్తున్న స్థలాలన్నింటిలోనూ 'గొట్ట' వద్ద స్థలమే ఉత్తమమైందనీ, బాగా ఉపయోగపడేదనీ రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీర్లు అభిప్రాయపడుతున్నారట. అందుకు అవసరమైన కొత్త నమూనాను కూడా సూచించారట. గొట్టకు ఎగువన యాభైమైళ్లలో ఉన్న గూడారివద్ద వంశధారా ప్రాజెక్టును కడితే బాగుంటుందని కేంద్రప్రభుత్వ ఇంజనీర్లు అనుకుంటున్నారట. ప్రాజెక్టు నిర్మాణ స్థలం విషయమై విమానాలలో నుంచి పరిశీలనలు జరిపించినంతమాత్రాన చాలదనీ, భూమిపైకూడా సర్వే జరగాలనీ, అదంతా అరణ్యప్రాంతం కనుక మళ్లీ సర్వే జరిపించాలంటే ఈ ప్రాజెక్టు నిర్మాణం పని మరికొంతికాలం అనవసరంగా వాయిదాపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఇంజనీర్ల అభిప్రాయంగా కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టు సమూనాను రాష్ట్రప్రభుత్వ ఇంజనీర్లు తయారుచేసి కేంద్రప్రభుత్వ ఇంజనీర్లకు చూపించారు. అది అపూర్వంగా ఉన్నా కేంద్రప్రభుత్వ ఇంజనీర్లు దానిని ఆమోదించలేదట. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వమూ, ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

పొన్నూరు, మార్చి 6: ఆంధ్రప్రదేశ్ 12 వ వార్షిక అమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్, కేడీర్ పోటీలు, వ్యాయామ పోటీలు ఏప్రిల్ నెల రెండవవారంలో పొన్నూరు-నిడుబ్రోలులో జరుగుతవి. మొదటి రెండు స్థానాలు ఆక్రమించుకున్నవారికి బహుమతులు, యోగ్యతా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని అధ్యక్షులు కమిటీ కార్యదర్శి డాక్టర్ పొట్టిపల్లి వీరభద్రరావు తెలియపరచుతున్నారు.

గోదావరి ప్రాజెక్టుల దర్యాప్తుకు సిబ్బంది

త్వరలో మంజూరు: ఇప్పూరు వనరుకు 28 లక్షల అంచనా

['ఆంధ్ర పత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, మార్చి 6: ఇప్పూరువద్ద గోదావరికి ప్రభుత్వం సంకల్పించిన నీటివనరు నిర్మాణానికి రు.28 లక్షలు అవుతుందని ఇంజనీర్లు అంచనావేశారు. ఇందుకు అవసరమైన నమూనాలు కూడా తయారైనవి.

పోచంపాడు, ఇచ్చంపల్లిలవద్ద ప్రాజెక్టుల నిర్మాణ పరిశోధనలకు త్వరలోనే ప్రభుత్వం ఒక (డివిజన్ పబ్లిక్ వర్క్సు) శాఖ మండలాన్ని మంజూరు చేస్తారని తెలుస్తున్నది.

పోచంపాడు ప్రాజెక్టుకు రు 60 కోట్లు, ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు రు 40-రు 50 కోట్లు అవుతుందని అంచనా. పోచంపాడు, ఇప్పూరు ప్రాజెక్టులు నీటిపారుదల సౌకర్యాలను ఎక్కువచేసే ప్రాజెక్టులు. కేవలం విద్యుచ్ఛక్తిని తయారుచేయడానికే ఇచ్చంపల్లి ప్రాజెక్టును ఉద్దేశిస్తున్నారు. అయితే దీని కిందకూడా కొంత అదనపు ఆయకట్టును ఏర్పాటుచేయక తప్పదేమోనంటున్నారు.

ఈ ప్రాంతాలలో విమానాలలోంచి కేంద్రప్రభుత్వ భూగర్భపరిశోధక శాఖ అధ్యర్యాన సర్వేజరుగుతోంది.

ఇచ్చంపల్లి, పోచంపాడు ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం అడిగిన రు 50 లక్షలూ రావడంతోటే వాటిపరిశోధనలను జరిపిస్తారట. గోదావరిపై ఈప్రాజెక్టుల సమగ్ర పథకం అనుబంధిగితే 60 లక్షలఎకరాలు కొత్తగా సాగులోకి రాగలదనీ నీటిపారుదలసౌకర్యాలను అభివృద్ధికి గత 200 సంవత్సరాలలోనూ 20 లక్షల ఎకరాలుమాత్రమే సాగులోకి వచ్చినవని ఇంజనీర్లు అంటున్నారు.

నాకలరాకపోకల సౌకర్యం

ఇప్పూరుదగ్గర నిర్మించనున్న ప్రాజెక్టువల్ల కృష్ణాజిల్లాలో క్రొత్తగా భూమిసాగులోకి రావడమేకాక, రెండవపంటకు నీరు అందడంతోపాటు విశాఖపట్టణం నాకాశ్రయంవరకూ నదిలో నాకలువెళ్ళే వీలుంటుందనీ, అటువంటి నౌకయానసౌకర్యంద్వారా అటవీసంపదను వినియోగంలోకి తీసుకువచ్చి మన్యప్రాంతాన్ని సుభిక్షంచేయవచ్చునీ ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు.

నాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్మాణం ఇప్పుడు జరుగుతోంది కనుక మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయ్యేప్పటికి ఈప్రాజెక్టుల పరిశోధనలను పూర్తిచేస్తే ఇక మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో గోదావరి ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవచ్చునని అంటున్నారు.

ఈ ప్రాజెక్టులవల్ల ఆదిలాబాదు, కరీంనగరం ఖమ్మం, వరంగల్లు గోదావరి, కృష్ణా మండలాలకి కూడా వ్యవసాయానికి నీరు సప్లయి చేయొచ్చే పథకాలను ఆలోచిస్తున్నారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

దక్షిణరైల్వే, బెజవాడ, డివిజనల్ సూపరింటెండెంటువారు యీ క్రింది పనులకు 1-4-1957 తేదీ మధ్యాహ్నం 12 Kollకు మించకుండా సీలుచేసిన టెండర్లు దాఖలుచేయ గోరుచున్నారు.

వరుస నెం.	పని పేరు.	చెల్లించివలసిన బయానా మొత్తం.
1.	నంబూరు క్వారీనుండి రేబడిన 2½ క్రాకంకర (గ్రానైట్) ను ప్రోగుచేసి నంబూరు స్టేషనుయార్డుతో సహా గల రైలు లైను వెంట పేర్చుటకున్నూ, రైల్వే కంకర ఇండికి దొత్తుటకున్నూ... కంకర సుమారు పరిమాణము 3 లక్షల ఘన అడుగులు. పని సుమారు విలువ రు. 70,100/-	రు. 3,500/-
2.	మంచిలి—బ్రేయిను హోట్టును ఫ్లాగ్ స్టేషనుగాను మార్చుట (ఇతర పనులు) సుమారు పని విలువ రు. 18,988/-	రు. 949/-

టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేది 26-3-57 మ॥ 8 గం. చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారిచేత బయానా మొత్తము తీసికొనుటకు ఆఖరు తేది 28-3-57 మ॥ 12 గం. ఇతర వివరములు, డివిజనల్ సూపరింటెండెంటు, (వర్క్సు బ్రాంచి) బెజవాడ వారి ఆఫీసు నుండి తెలిసికొనవచ్చును.

పల్లెప్రజల కొరకు
పల్లెప్రజలు ఇప్పుడు రుచిగా భుజించి
ఆనందించుటకు పార్లేవారి గ్లూకో బిస్కట్లను
కోరుచున్నారు. ఈ పుష్టికరమైన బిస

నోటికి ఆరోగ్యప్రదమైన రీతిగా తయారు చేయబడింది

- శుద్ధిచేయబడిన నైలాన్ కుచ్చులు
- అందమైన ప్లాస్టిక్‌పిడిలో శాశ్వతంగా వుండేటట్టు బిగించబడిన కుచ్చులు
- తేలికగా, అయితే పూర్తిగా పళ్లను శుభ్రపరచడానికి అనువైన ఆకారం
- మృదువుగా మెరుగు తెస్తుంది...సున్నితమైన ఎనామెలను ఎగురగొట్టదు
- మృదువుగా తోముకుంటే చిగుళ్లను గట్టిపరుస్తుంది

ఎక్కువగా ఫలితం!

పళ్లను పూర్తిగా శుభ్రపరుస్తుంది. చిగుళ్లను మెత్తగా తోముకోవచ్చు.

కాల్గేట్

నైలాన్ టూత్‌బ్రష్

అదాయకరం - దీర్ఘ కాల మన్నిక

వ్యవసాయోత్పత్తికి జిల్లాలవారీ కోటాలు

నిర్ణయించవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 5: జిల్లావారీగా అధిక వ్యవసాయ కోత్పత్తి కోటాలను నిర్ణయించమని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఆదేశించింది. దేశంలో వ్యవసాయకోత్పత్తి ఎంత అధికంగా ఉన్నదీ తెలిసికొనేందుకుగాను కేంద్ర వ్యవసాయ శాఖ ఈ ఉత్తర్వు జారీచేసింది.

మేలైన సాగుపద్ధతులద్వారా ద్వితీయ ప్రణాళికలో మొదటి మూడు సంవత్సరాలలోను వ్యవసాయోత్పత్తిని నూటికి 30 శాతంలు అధికం చేయాలని ఆహార, వ్యవసాయ సమన్వయ సంఘం చేసిన నిర్ధారణానుసారం ఈ ఉత్తర్వు చేశారు.

సరియైన తరుణంలో రైతులకు ఎరువులు పంచిపెట్టాలనీ, పచ్చి ఎరువుల ఉపయోగం అభివృద్ధి చేయించాలనీ ఈ సంఘం చేసిన నిర్ధారణలను కూడా ఆచరణలో పెట్టమని రాష్ట్రాలకు కేంద్రం పంపిన ఉత్తర్వులో పేర్కొన్నారు. ఎరువుల వినియోగ ప్రచారంలో గ్రామసేవకులు ప్రముఖపాత్ర వహించాలని కూడా కేంద్రం సూచించింది.

ఒకొక్క జిల్లాకు కనీసం వ్యవసాయ జాతీయాభివృద్ధిశాఖల ఉద్యోగుల గోష్ఠిని అప్పుడప్పుడూ ఏర్పాటు చేయాలనికూడా ఈ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ సమావేశాలలో బ్లాక్ అభివృద్ధి ఉద్యోగి, జిల్లా మేజస్ట్రేటు, కలెక్టరు, పరిశోధన కార్యకర్తలు, గ్రామసేవకులు, గ్రామనాయకులు, కర్షక సమాఖ్య, భారత యువకర్షక సమితి ప్రతినిధులు పాల్గొనాలనికూడా కేంద్రం పంపిన ఉత్తర్వులో ఉదహరించారు.

ఆంధ్రప్రదేశ్ తృతీయ పశుప్రదర్శనం

గుడ్లవల్లేరు, మార్చి 6: ఆంధ్రప్రదేశ్ తృతీయ పశుప్రదర్శనం గుడ్లవల్లేరులో మార్చి 29 వ తేదిని జరుగుతుంది. ఉత్తమమైన అన్నిరకాల పశువులకు బహుమతులు ఇవ్వడం అవుతుంది.

ఈ సందర్భంలో ఏర్పాటుచేసిన ఎడ్ల స్వారీ, బండి, బండిలాగుడు పందెములు మార్చి 28 వ తేదిని ప్రారంభం అవుతవి.

ఈ పశుప్రదర్శనం, పోటీలు నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేసే నిమిత్తం శ్రీ కొజ వెంకట్రామయ్య అధ్యక్షుడుగా 24 మంది సభ్యులతో ఒక ఆహ్వానసంఘం ఏర్పడినది.

ఎడ్లపోటీలలో పాల్గొనగోరువారు మార్చి 20 వ తేదీ లోగా తమ దరఖాస్తులు ఆహ్వానసంఘ కార్యదర్శి, శ్రీ పాట్లూరి శేషాద్రిరావుకు పంపవలసి ఉన్నది.

గోవాడలో పశుప్రదర్శనం

చెరుకుపల్లి, మార్చి 5: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంలో గోవాడలో ఏర్పాటుచేసిన ఆంధ్రరాష్ట్ర పశుప్రదర్శనం నిన్నటితో సమాప్తమైనది. ఆయా పందెములలో గెలుపొందిన ఎడ్లకు బహుమతులు ఇవ్వడమైనది.

పదిహేనుమూటలతో ఒంటి ఎద్దు బండిలాగిన పందెములో కౌపూరు వాస్తవ్యులు శ్రీ నాగళ్ళ వీరయ్యఎద్దుకు మొదటిబహుమతి లభించినది.

రెండెడ్ల బండి పోటీలోకూడా శ్రీ నాగళ్ళ వీరయ్య ఎడ్లజతకే మొదటి బహుమతి లభించినది.

బండిలాగడం పందెములో ఎక్కువ దూరం లాగినందుకు శ్రీ ఆరమళ్ళ పిచ్చయ్య ఎడ్లజతకు మొదటిబహుమతి లభించినది.

అందులోకూడా కౌపూరు ఎడ్లు మొదటిబహుమతి గెలుపొందినవి.

(స్వ. వి.)

ఇజ్రేల్ ఉపసంహారం వారంరోజుల్లో పూర్తి

గాజా అకాబాలలో సమితిసేన బాధ్యతలపై కొత్త తీర్మానం

జెరూసలెం, మార్చి 5: ఇజ్రేల్ తలపెట్టిన సైనికోపసంహరణ కార్యక్రమం యథావిధిగా కొనసాగే పక్షంలో, ఈ వారాంతానికే గాజా, అకాబా తీర ప్రాంతాలలో ఒక్క ఇజ్రేలీ సైనికుడు కూడా మిగలకుండా తరలిపోవచ్చునని, ఇక్కడి అధికారులు తెలియపరుస్తున్నారు.

గాజా ప్రాంతంలో సమితి సైనికులు 24 గంటల్లో ప్రవేశించడం మొదలెడతారని, ఎల్ బల్లావద్ద సమితి సైనిక వర్గాలవారు చెప్తున్నారు.

లిడాలో ఇజ్రేలీ సైన్యాధిపతి మేజర్ జనరల్ మోషేదాయాన్‌తో సైనికోపసంహరణ కార్యక్రమానికి చర్చలు జరిపి ఏర్పాట్లు మగించుకుని, సమితి సైన్యాధిపతి మేజర్ జనరల్ బర్న్స్ ఇవాళ ఎల్ బల్లాలోని తమ కార్యాలయానికి తిరిగి వచ్చారు.

ఉభయ సైన్యాధిపతులూ అంగీకరించిన కార్యక్రమాన్ని అనుసరించి, గాజా తీరపు పట్టీకలో మధ్యభాగంలో భారత సైనికదళం ప్రవేశిస్తుంది. భారత సైనికుల ప్రవేశం ఇప్పటికి 24 గంటల్లో ప్రారంభమౌతుంది.

తూర్పు భాగంలో, అంటే ఇజ్రేల్ సమీప ప్రాంతంలో స్వీడిష్, కొలంబియన్ సైనికులను, దక్షిణ భాగంలో డేనిష్, నార్వీజియన్ సైనికులను ప్రవేశపెడతారు.

అకాబాతీర ప్రాంతానికి ఉత్తరదిశనుంచి ఇండోనీషియా సైనికులు, దక్షిణ దిశనుంచి ఫిన్నిష్ సైనికులు ప్రవేశిస్తారు.

సమితిలో కొత్త తీర్మానం సూచన

న్యూయార్క్, మార్చి 5: పశ్చిమాసియా పరిస్థితి నిగురించి ఇవాళ సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ బ్రిటిష్ ప్రతినిధి సర్ పియర్సన్ డిక్సన్, కెనడా ప్రతినిధి శ్రీ లెస్టర్ పియర్సన్, నార్వే ప్రతినిధి శ్రీమతి హాన్స్ ఎంగెన్, కొలంబియా ప్రతినిధి శ్రీ ఉరూటియా. భారత ప్రతినిధి శ్రీ అర్థర్ లాల్, అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జి, ఈజిప్టు ప్రతినిధి డా॥ మహమద్ ఖౌజీ, ఇజ్రేలీ ప్రతినిధి శ్రీ ఆబా ఇబాన్‌లతో సమాలోచనలు జరిపారు.

సమితికి త్వరలో శ్రీ హామర్‌షెల్డ్ నివేదికను అందించవలసి ఉన్నది. దానికి గాను వీరు కొన్ని అంశాలపై వివిధ ప్రభుత్వాలను వివరంగా తెలుసుకోడానికే ఈ సమాలోచనలు జరిపి ఉండవచ్చు.

సమితి మళ్లీ గురువారంనాడు కాని శుక్రవారంనాడు కాని సమావేశం కావచ్చు.

గాజా అకాబా ప్రాంతాలలో సమితి సైన్యానికి బాధ్యతలను నిర్ణయిస్తూ కొత్తతీర్మానం ఒకటి సమితిలో ప్రతిపాదితమౌతోందని తెలుస్తున్నది.

శివాయ్‌లో సైనికచర్యల కార్యక్రమం ప్రారంభం కావడానికి ఒకేఒక రోజుముందు మంత్రిమండలికి అందిందని శ్రీ బెన్‌గూరియన్ చెప్పారు. ఈ సైనికచర్య ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోవడంకోసం ప్రారంభించినది కాదు. ఇజ్రేల్ పై దాడులనుంచి విముక్తికోసం తలపెట్టినది మాత్రమే అన్నారు.

అకాబా సింగుశాఖలో తమ నౌకలను ఇజ్రేల్ రక్షించుకుంటుందనీ, ఆ నౌకలను అడ్డగిస్తే, ఆత్మరక్షణకు తగు చర్యలు తీసుకుంటుందనీ శ్రీ బెన్‌గూరియన్ చెప్పారు.

ప్రజల నిరసన ప్రదర్శనలు

గాజా అకాబాలనుంచి సేనలను ఉపసంహరిస్తున్నందుకు నిరసనగా దాదాపు పదివేలమంది ప్రజలు ఇక్కడి నిరసన ప్రదర్శనలు జరిపి తగు వాటి పెద్ద బహిరంగసభ జరిపారు.

ప్రధాని శ్రీ బెన్‌గూరియన్ పదవికి రాజీనామా ఇవ్వాలంటూ అసేకులు సభలో ఉపన్యసించారు. సభ అంతా ప్రశాంతంగా జరిగిపోయింది.

ఇవాళ సైనికోపసంహారణగురించి ప్రధాని ప్రశంసించిన సమయంలో, పార్లమెంటు భవనంచుట్టూ పోలీసు బలాలు కాపలావేశాయి. ఈ నగరంలోని ఇజ్రేలీ ప్రాంతంలో ముఖ్యమైన హోటల్ పోలీసు కాపుదల ఏర్పాటయింది.

జనాన్ని పోలీసుబలం అపలేనిపక్షంలో సహాయం చెయ్యడంకోసం పోలీసులు పన్నిన వలయంచుట్టూ ప్రధాని పక్షానికి చెందిన కార్మిక సభ్యులు బారులుతీర్చి నిలిచారు.

ఇజ్రేల్-జోర్డాన్ సైనికుల సంఘర్షణ

అమ్మాన్, మార్చి 5: జెరూసలేం నగరప్రాంతంలో యుద్ధవిరామ సరిహద్దునుదాటి 70 మంది ఇజ్రేల్ గస్తీ సైనికులు నిన్నరాత్రి వచ్చి పశువులను దొంగిలించడానికి ప్రయత్నించారనీ, వారిలో పదిమంది జోర్డాన్‌కు చెందిన ప్రాంతం ప్రవేశించారనీ జోర్డాన్ సైనికాధికారులు ప్రకటించారు.

జోర్డాన్ సైనికులు వారిని నిరోధించారు. కొంత సంఘర్షణ తరవాత ఇజ్రేలీలు తమ ప్రాంతంలోకి ఉపసంహరించుకొన్నారు. సంఘర్షణలో రెండు అవులు చనిపోయాయి.

సూయజ్‌లో నౌకారవాణా

పదిరోజుల్లో ప్రారంభం కావాలని డలెస్

వాషింగ్టన్, మార్చి 5: సూయజ్ కాలువలో పదిరోజుల్లో నౌకారవాణా ప్రారంభం కాగలదని తాము ఆశిస్తున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డలెస్ పత్రికా సమావేశంలో ప్రకటించారు.

ఈ రవాణాలో బ్రిటిష్, ఫ్రెంచి, ఇజ్రేలీ నౌకలపట్ల ఈజిప్టు పక్షపాతంతో వ్యవహరిస్తుందని అనుమానించడానికి తమకు ఆధారం కనపడటం లేదన్నారు.

ఇజ్రేల్ సైనికోపసంహరణ నిర్ణయానికి అమెరికా చాలా సంతోషించిందన్నారు.

అకాబాలోకి వాణిజ్యనౌక పంపవచ్చు

అంతర్జాతీయ న్యాయస్థానం మరోలా తీర్పు ఇస్తేతప్ప, అన్నిదేశాల నౌకలకూ అకాబా సింగుశాఖలో ప్రయాణంచేసే హక్కున్నదనే అమెరికా అభిప్రాయం.

అమెరికా ప్రభుత్వానికి తమ నౌకాదళానికి పంపిన తమ హక్కు ధ్రువపరుచుకోవాలనే సంకల్పంలేదు. కాని ఆ హక్కు ధ్రువపరుచుకోడం వాణిజ్య నౌకాసంస్థలకు సంబంధించిన విషయం. పత్రికల్లో వార్తలుచూసే ఈ సంస్థలు తప్పకుండా ముందు నౌకను పంపుతాయనే భావిస్తున్నారని శ్రీ డలెస్ చెప్పారు. ఆ సంస్థలకు అమెరికా అభిప్రాయం ఏమిటో తెలిసే వుంటుందన్నారు.

ఇజ్రేలీ సేనలు ఉపసంహరిస్తున్నాయని ఈజిప్టుకు నమ్మకం కలిగినప్పుడు, సూయజ్ రవాణా గురించిన తాత్కాలిక పరిష్కారం త్వరలో తప్పదిరిపోతుందని కూడా శ్రీ డలెస్ ఆశిస్తున్నారట.

సూయజ్‌కు ఉత్తరాన కాలువ మరమ్మతు

ఇస్మైలియా, మార్చి 5: ఇస్మైలియావద్ద ఒకటీ, సూయజ్ రేవువద్ద ఒకటీ మినహా, సూయజ్ కాలువ పొడుగునా, అంటే సూయజ్ రేవుకు ఉత్తరాన కాలువలో మరమ్మతుపని పూర్తయిందని, సమితి మరమ్మతు అధికారి జనరల్ రేమండ్ వీలర్, సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు వార్త అందచేశారు.

మిగిలిన రెండుచోట్లా రెండు నౌకలలో ప్రేటుడు సామగ్రి ఉంది. ఆ సామగ్రిని ఈజిప్షియన్ అధికారులు తొలగిస్తేకాని, కాలువలో మునిగిన ఆ నౌకలను సమితి మరమ్మతు పనివారు తియ్యడానికి వీలుపడదు.

ఈజిప్టు సైన్యవిధ్వంసం

ఇజ్రేల్ సాధించిన కార్యాలు

పార్లమెంటులో ప్రధాని వివరణ

జెరూసలెం, మార్చి 5: శివాయ్ ఎడారిలో ఇజ్రేల్ సైన్యం సాధించిన కార్యాలలో అక్కడి ఈజిప్టు సైనిక బలవిధ్వంసం అని, ఇజ్రేల్ ప్రధాని శ్రీ బెన్‌గూరియన్ ఇవాళ కెనెట్ (పార్లమెంటు)లో వివరించారు.

గాజా అకాబా ప్రాంతాలనుంచి సైనికోపసంహరణ నిర్ణయాన్ని సమర్థించుకొంటూ శ్రీ బెన్‌గూరియన్ ప్రసంగించినంతసేపూ ప్రతిపక్షానికి చెందిన సభ్యులు వ్యంగ్య వ్యాఖ్యానాలూ పిల్లీ కూతలూ నక్క కూతలతో అల్లరిచేస్తూనే వున్నారు.

సైనికోపసంహరణ నిర్ణయాన్ని విమర్శిస్తూ ఒకరు "మనం ఈజిప్షియన్లను ఎందుకు ఓడించినట్లు?" అని అడిగారు.

శివాయ్ సైనికచర్య న్యాయం ఫలవంతమైనదని శ్రీ బెన్‌గూరియన్ అన్నారు.

సైనికోపసంహరణ నిర్ణయాన్ని మంత్రిమండలి ఆమోదించిందని చెప్పారు. అయితే మంత్రులమధ్య విభేదాలు లేకపోలేవన్నారు. కాని మంత్రులలో అధిక సంఖ్యాకులు చేసిన నిర్ధారయాన్ని మిగతా మంత్రులు, వారి రాజకీయపక్షాలూ శిరసా వహించాలి అన్నారు.

ఆక్రమణకోసం సైనికచర్య తీసుకోలేదు

"దేశం అభిప్రాయం ఏమిటో అడగకూడదా?" అని ప్రతిపక్షసభ్యుడు అన్నారు.

అమెరికా సొంత సైనిక స్థావరమౌతున్న తైవాన్

స్వయంచోదిత అస్త్రాలనుకూడా చేరుస్తున్నదని చైనా ప్రధాని ప్రకటన

పెకింగు, మార్చి 5: చైనా పరిసరాలలో ఉద్రేకాలను పెంచుతూ, అమెరికా, తైవాన్‌కు స్వయంచోదన సమర్థాలైన అస్త్రాలను చేరుస్తున్నదని ప్రధానమంత్రి శ్రీ చౌఎన్‌లేనేడు వెల్లడిచేశారు.

చైనా పార్లమెంటులో విదేశాంగవిధాన నివేదికను సమర్పిస్తూ, ఆయన అమెరికా వారి ఈచేతను వ్యక్తం చేశారు. అమెరికా తైవాన్‌ను హోనోలులులాగా ఒక అధీనప్రాంతంగా మార్చివేస్తున్నది అన్నారు.

అమెరికాతో స్నేహాన్నే చైనా వాంఛిస్తున్నదని, అందుకోసం బహుప్రయత్నాలు గూడా చేసిందని, అయినా అమెరికా చైనాను గుర్తించక, ఇతరదేశాలను గూడా చైనాతో స్నేహానుబంధాలను ఏర్పాటు చేసుకోకుండా చేస్తున్నదని శ్రీ చౌఎన్‌లే చెప్పారు. చైనాకు అంతర్జాతీయ వ్యవస్థలలో ప్రవేశం కల్పకుండా అమెరికా అడ్డుపడుతున్నది అని విశదం చేశారు.

తైవాన్‌లో అమెరికా స్థావరాలు

ఈ అన్నింటికంటే ఘోరమైన పనిని ఇప్పుడు అమెరికా చేస్తున్నది. తైవాన్ ప్రాంతంలో ఉద్రేకాలను తగ్గించడానికి బదులు, ఆ తైవాన్‌లో తన సైనికబలాన్ని, ఆధిపత్యాన్నే అధికం చేసుకుంటున్నది. అక్కడి తన స్థావరాలను విస్తరించుకుంటున్నది. ఈ విధంగా తైవాన్‌ను పూర్తిగా ఆక్రమించుకొని, రెండు చైనాలు వున్నట్లు ప్రపంచంచేత, చైనాచేత ఒప్పించాలని చూస్తున్నది.

చైనా విధానం

అంతర్జాతీయ వ్యవహారాలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. అందుకోసం అమెరికాతో మంతనాలు సాగించడానికి గూడా మేము సిద్ధంగా వున్నాము. అయినాసరే చైనా స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడం విషయంలోను, తైవాన్‌కు విముక్తిని సాధించడం విషయంలో, చైనా నిశ్చయం దృఢమైనది. ఆనిశ్చయాన్ని ఎవ్వరూ కదపలేరు. ఇప్పుడు తైవాన్ విముక్తి ఉద్యమం బలపడుతోంది. తైవాన్‌లో కొమింటాగ్ సైన్యంలోను ఉద్యోగులలోను, చాలామంది, శాంతియుతంగా ఈ విముక్తిని సాధించడానికి కృషిచేస్తున్నారు. ఇదిఅమెరికాకు ఇంపుగాలేదు. అందుచేత ఈవిద్రోహాన్ని తలపెట్టింది. అందుచేత తైవాన్‌లో సేనలు తెచ్చి, అక్కడి అధికారులను కూలద్రోసి, తన అధికారాన్ని స్థాపించుకోవాలని గూడా చూస్తున్నది.

పశ్చిమ ఆసియా అమెరికా విధానం

ఈ సందర్భంలో శ్రీ చౌఎన్‌లే అమెరికా అధ్యక్షుని పశ్చిమ ఆసియా విధానాన్ని గూడా ఖండించారు. బ్రిటన్, ఫ్రాన్సులు కోల్పోయిన అధికారాన్ని, తాను రాబట్టుకోవాలని ఈ అమెరికా అధ్యక్షుడు చూస్తున్నాడు అన్నారు.

ఐసెన్‌హోవర్ ఈశూన్యస్థితి వాదం కొత్తిరకమైన బలవిధానం. ఇది అమెరికన్ బలవిధానం. ఈవిధానాన్ని సాగించుకోడానికి ఈఐసెన్ హోవర్ చైనా వ్యతిరేక నినాదాలను, రష్యా వ్యతిరేక నినాదాలను, కమ్యూనిస్టు భయాన్ని చూపిస్తున్నాడు. జాతీయ స్వాతంత్ర్యోద్యమాలను అణిచి వేయడానికు వీలుగా, ఉద్రేకాలను సృష్టిస్తున్నాడు. అని చెప్పారు.

సామ్రాజ్యవాది ముఠాలో చీలికలు

అంతర్జాతీయ సామ్రాజ్యవాది ముఠాలో వచ్చిన, వస్తున్న చీలికలను శ్రీ చౌఎన్‌లే ఈలా వివరించారు. సామ్రాజ్యవాది దేశాలలో చీలికలు వస్తున్నాయి. వారిలో వారికే పడటంలేదు. ముఖ్యంగా అమెరికా, బ్రిటన్ ఫ్రాన్సులకు పడటంలేదు. అమెరికాలో ఎన్నికలు జరుగుతూ వుంటే, బ్రిటన్ ఫ్రాన్సులు, ఇజ్రేల్‌ను కలుపుకొని ఈజిప్టుమీద దాడిచేశాయి. అట్లా చేసి, సూయజ్ కాలువను తిరిగి కైవశంచేసుకున్నాయి. ఈజిప్టులో శ్రీ నాసర్ ప్రభుత్వాన్ని పడగొట్టేద్దామనుకున్నాయి. పశ్చిమ ఆసియాలో అమెరికా తమ అధికారానికి ప్రారంభించిన క్షారకల్యాణానికి కళ్ళాలు వేద్దామనుకున్నాయి. కాని ఈ ఆటలు సాగలేదు. ఈజిప్టు ప్రజలు ఈ దురాక్రమణ దాడులను నిరోధించారు. అమెరికా కూడా ఎదురు తిరిగింది.

అమెరికా ఎదురుతిరిగిందంటే ఒక అర్థంతో ఎదురుతిరిగింది. పశ్చిమ ఆసియాలో ఇంతవరకు బ్రిటన్ ఫ్రాన్సులు చలాయిస్తున్న, అక్రమాధికారాన్ని తనవశం చేసుకోవాలని అమెరికా ఎత్తువేసింది.

ఈజిప్టు నుంచి ఇజ్రేల్ సేనలు వైత్రొలగి పోవాలనడంలో అమెరికా ఎత్తరికి తీసికొని పద్ధతిలో వాదిస్తోంది. ఇందులో పైలక్షణం ఒకటి, లోపలి లక్షణం ఒకటి. లోపలి లక్షణం, ఇజ్రేల్ మీద బ్రిటన్, ఫ్రాన్సులు పట్టును సడలించడం; ఇజ్రేల్ మధ్యే అరబ్ రాజ్యాలమధ్య తగాదాలుపెంచి, సమితి కేసుం వేసుకొని, ఈజిప్టులో దూరడం; అట్లాచేరి, పశ్చిమ ఆసియా అంతటా తన అధికారాన్ని వ్యాపింపచేట్లు చూసుకోవాలని అమెరికా ఆశిస్తోంది.

అమెరికా స్వార్థం

ఈ అన్ని విషయాలవల్ల తేలుతున్న విషయంఇది. తన అవసరంవచ్చినప్పుడు అమెరికా తన మిత్రులైనవారిని గోతిలో తోసుంది. తోసి, తన అధికారాన్ని పెంచుకోడానికి ప్రయత్నం చేస్తుంది. పశ్చిమ ఆసియా వ్యవహారంలో బ్రిటన్, ఫ్రాన్సులనే, అమెరికా గోతిలో తోసింది. ఇంకా తక్కిన దేశాలు, ఆ అమెరికాకు ఒక లెక్కా? అవసరంవస్తే, తప్పకుండా వదిలిపేస్తుంది. అమెరికాతో స్నేహం చేస్తున్న దేశాలు రెండురకాల బాధలకు లోనౌతున్నాయి. ఒకట్రి, ఆదేశాలను ఈ అమెరికా ఎప్పుడూ వదిలివేస్తుందో తెలియదు. మొత్తంమీద వదిలివేస్తుంది. ఇది మొదటిభయం. రెండో భయం, రెండోబాధ ఇది: ఈ రాజ్యాలమీద అమెరికా అధికారం అధికం అయిపోతుంది. అంటే ఈ రాజ్యాలు అమెరికా అధీన రాజ్యాలుగా మారుతాయి. ఇందుకు బదులు అమెరికా వాళ్ళ ఆయుధాలను, కొన్ని వస్తువులను సామానులను ఇస్తుంది.

కాశ్మీర్‌పై సమితిని నమ్మవద్దు

హాంకాంగ్, మార్చి 5: అమెరికా అధీనంలోసమితివున్నందువల్ల, కాశ్మీర్ వంటి సమస్యలను, అక్కడికిపంపిస్తే, నష్టమేగాని, లాభం ఎంతమాత్రం జరగదని చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లే నేడు విశదం చేశారు.

అందువల్ల కాశ్మీరులోవిడిపోతే రాజ్యాల ప్రమేయ ప్రమాదం అధికం అవుతుంది. కాబట్టి భారతదేశం, పాకిస్తాన్‌లు, ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలి అని ఆయన సూచించారు.

4 ఆసియా దేశాలలో తన పర్యటనను గురించిమాట్లాడుతూఈదేశాలలో చాలా దేశాలు శాంతిమార్గాన్ని అనుసరిద్దామని ముందుకు వస్తున్నాయి. సైన్యం ఖర్చులను తగ్గించుకొని, అభివృద్ధి పనులను జోరుగా సాగించుకోవాలనిగూడా చూస్తున్నాయిఅనిశ్రీ చౌఎన్‌లే చెప్పారు.

ఈ దేశాలు, కమ్యూనిస్టుదేశాలతో వర్తక వ్యాపారాలను పెంచుకోవడం మంచిదన్నారు.

జెట్ ప్రయాణ విమానాలు

కొనుబడికి అమెరికన్ బాంకుల ఋణాలు

పారిస్, మార్చి 5: భారత వైమానిక సంస్థ మూడు జెట్ ప్రయాణీకుల విమానాలను కొనడానికి ప్రపంచ బాంకువద్ద 56,00,100 డాలర్లు, అయిదు అమెరికన్ బాంకులవద్ద 1,12 లక్షల డాలర్లు ఋణాలు తీసుకోడానికి ఏర్పాట్లు చేసిండీ, అంటే ఈమూడు విమానాల కోసం కోటీ 68 లక్షల డాలర్లు ఋణం తీసుకుంటున్నామన్నమాట. దీనికి వడ్డీ సాలుకు 5½%.

భారతదేశం మీదుగా జరిగే అంతర్జాతీయ విమానయానంలో మూడింట 2 వంతులు ఈభారతీయ సంస్థ నిర్వహిస్తున్నది.

రత్నాలు

Surajmals PIONEERS OF INDIA'S DIAMOND TRADE

313, ESPLANADE, MADRAS. Gram: 'MORALITY' Phone: 2250

మూలాకమత్స్ 313, ఎస్ప్లనేడ్, మదరాసు.

శ్రేష్ఠమైన రత్నాలకు, న్యాయమైన రత్నాల వ్యాపారిని నమ్మండి. మా దగ్గర సదాలభ్యమయ్యేది న్యాయత మాత్రమే.

హెర్క్యులిస్

'మీ డబ్బుకి గొప్ప విలువ యిచ్చేది'

అని 10మంది సైకిలు వ్యాపారులలో 8గురు అంటారు*

మీరు ఒక సైకిలు కొనేటప్పుడు దానికి కూడ ఆలోచించి మరీ కొనండి. మీరు సైకిలు ఎందుకొనేటప్పుడు మంచి పెట్టుబడి అయ్యే దానినే బరీదు చేయండి! హెర్క్యులిస్ సైకిలు మీకు సంతృప్తికరముగ దాని ఏళ్లు పనిచేస్తుంది. మీరు దానిని కొనునప్పుడు డబ్బు తక్కువ అవుతుంది మరియు అమ్మదలచుకుంటే మంచి రేట వస్తుంది. 10మంది వ్యాపారులలో 8గురు 'మీ డబ్బుకి తగిన విలువ పొందుటకు హెర్క్యులిస్ సైకిలునే కొనండి' అనడములో ఆశ్చర్యము లేదు.

మీరు సైకిలు కొంటే పెట్టుబడి పెడుతున్నారన్నమాటే

హెర్క్యులిస్

మీ డబ్బుకి అధిక విలువ నిచ్చును

తయారుచేయువారు:

టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు

* విస్తృతపాఠముగ వివరములు పేకరించి నిర్ణయించబడినది

ఉచితముగ దొరకే యీ పుస్తకము కొనాలని నేడే వ్రాయండి!

మీ ఎడ్రసు మాకు తెలియచేస్తే 'ఒక మంచి సైకిలును ఎలా ఎంచుకొనవచ్చును' అనే మా పుస్తకము మీకు ఉచితముగ పంపుతాము.

మనోహరమైన కేశములకు సులభమైన కిటుకు

కేశములను తొగుగా దువ్వుకొని మనువుగా మరియు నిగనిగలాడుతూ ఉంచుకొనుటకు తాతావారి సుగంధిత కొబ్బరి తలనూనె మరియు షాంపూను క్రమముగా వాడండి! ఇదే గత 25 సంవత్సరములు పైగా భారతదేశపు రత్నులు వారి కుమార్తెలకు యిస్తున్న మంచి సలహా. తాతావారి కొబ్బరి నూనె షాంపూతో వారమునకు ఒకసారి తల రుద్దుకుంటే కేశములు నిగనిగలాడుతూ, శుభ్రముగ ఉంటునని వారికి తెలియును; మరియు నాలుగు తేలిక సువాసనలో దొరకే తాతావారి సుగంధిత కొబ్బరి తలనూనె కొంచెము రాసుకుంటే కేశములు పొగసుగ మరియు రోజంతా దువ్విసవి దువ్వినట్లుంటాయి.

తాతావారి

సుగంధిత కొబ్బరి తలనూనె

మరియు కొబ్బరి నూనె షాంపూ

నూటికి నూరు పాళ్ల భారతీయ

పెట్టుబడి • నిర్వహణ • పనివాళ్ల పాటు

Printed and Published for Nageswara Rao Estate (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhuprasad.